SUNRISE EDUCATIONAL HUB
ADILABAD
IIT - JEE / NEET
ADMISSIONS
CLOSING SOON
2025 - 26
Secure Your Spot. Time is running out!
ADDRESS: Near Nayara Petrol Pump, Dwaraka Nagar, Ravindra Nagar Colony, Adilabad
Contact NO. : 8309936686, 6281762501

www.jananinadam.com
Follow :

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

జిల్లా వారిగా విలేకర్లు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,
సంప్రదించాల్సి నెంబర్
9550100197,9490111460

సంపుటి: 1 సంచిక: 290
Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad.
బుధ వారం 04-06- 2025 పేజీలు : 8 వెల : రూ.2.00



## భారత్‌తో సంబంధాలు పునరుద్ధరించాలి

2వ పేజీలో...

**వేర్పాటువాదులకు మద్దతు ఇవ్వరాదు**
**కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్**


న్యూఢిల్లీ,జూన్3 : గతంలో ట్రుడో ప్రభుత్వ హయంలో భారత్‌తో సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో వాటిని చక్కదిద్దుకునే ప్రయత్నాలు కనిపిస్తున్నాయి. భారత్‌ను టార్గెట్ చేస్తున్న వేర్పాటువాద శక్తులతో సంబంధాలు తెంచుకోవాలని కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్ ఆ దేశంలోని రాజకీయ పార్టీలకు సూచించారు. భారత్‌ను విభజించాలని చూసే అరాచక శక్తులకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని రాజకీయ పార్టీలకు సూచించారు. కెనడాలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ.. ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

సుప్రీంకోర్టు తీర్పుతో

## దిగివచ్చిన తమిళనాడు గవర్నర్

**రెండు బిల్లులకు ఆమోదం**

చెన్నై :సుప్రీంకోర్టు తీర్పుతో తమిళ నాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి దిగివచ్చారు. తీర్పు వెల్లడించిన రెండు నెలల తర్వాత తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి మంగళవారం రెండు బిల్లులను ఆమోదించారు. గత నెల తమిళనాడు శాసన సభ ఈ బిల్లులను ఆమోదించింది. గవర్నర్ ఆమోదం సుప్రీంకోర్టు తీర్పు ఫలితమేనని రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ పేర్కొన్నారు.




2వ పేజీలో...



రైతులకు రక్షణగా

## భూభారతి చట్టం

- రైతులను దగా చేసిన ధరణి పోర్టల్
- అత్యతం పారదర్శకంగా భూభారతి
- కొత్త చట్టాలపై అవగాహన సదస్సులో భట్టి

ఖమ్మం,జూన్3 : రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని తెలంగాణ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ రైతులకు మేలు చేసేలా చట్టాలురూ పొందించిందని, గత బిఆర్ఎస్ మాత్రం రైతులను దగ చేసే చట్టాలను తెచ్చిందన్నారు. అందుకు ధరణి పోర్టలే నిదర్శనమన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు.

2వ పేజీలో...



టారిఫ్‌ల ఒప్పందాన్ని..
పూర్తిగా ఉల్లంఘించిన

## అమెరికా

**చైనా మండిపాటు..**

బీజింగ్ : అమెరికా చర్యలు టారిఫ్‌ల తగ్గింపు ఒప్పందాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తున్నాయని చైనా మండిపడింది. ఎఐ చిప్ ఎగుమతుల నియంత్రణపై మార్గదర్శకాలను జారీ చేయడం, చైనాకు చిప్ డిజైన్ సాఫ్ట్‌వేర్‌ను నిలిపివేయడం మరియు చైనా విద్యార్థి వీసాలను రద్దు చేయాలన్న నిర్ణయించడం వంటి చైనా ప్రయోజనాలకు హాని కలిగించే చర్యలని మండిపడింది. ఈ చర్యలు ఏకాభిప్రాయాన్ని పూర్తిగా ఉ ల్లంఘిస్తున్నాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.



## మిస్ వరల్డ్ పోటీలపై దుష్ప్రచారం

**హరీష్ వ్యాఖ్యలను ఖండించిన మంత్రి జూపల్లి**

హైదరాబాద్,జూన్3 : మిస్ వరల్డ్ పోటీలకు చాలా దేశాలతో పోటీపడి హైదరాబాద్ అవకాశం దక్కించుకుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. దీనిపై బిఆర్ఎస్ దుష్ప్రచారం చేయడం దారుణమని అన్నారు. ఈ పోటీలతో తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలు, హస్తకళల గొప్పతనం ప్రపంచానికి తెలిసిందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో జూపల్లి మాట్లాడారు. ఈ సందర్భంగా భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలపై మంత్రి స్పందించారు. భారాస చేసిన ప్రతి ఆరోపణపై బహిరంగ చర్చకు నేను సిద్ధం అని ప్రకటించారు. నిజాలు తెలుసుకోకుండా విమర్శలుచేయడం సరికాదన్నారు.. మిస్ వరల్డ్ పోటీల ఖర్చుపై హరీశ్‌రావు తప్పుడు ఆరోపణలు చేశారు. రూ.31కోట్ల ఖర్చులో 21 కోట్లు- స్పాన్సర్ల ద్వారానే వచ్చింది. మరో 12 కోట్ల ఆదాయంపై ఒప్పందాలు ఉన్నాయి. రూ.200 కోట్లు ఖర్చు చేసినట్లు హరీశ్‌రావు ఆరోపిస్తున్నారు. ఆ ఆరోపణలను ఆయన నిరూపిస్తారా? అని సవాల్ విసురుతున్నా. మిస్ వరల్డ్ కంటె-స్టెంట్లకు 30 తులాల బంగారం ఇచ్చారనేది అబద్ధం. 30 తులాలు కాదు.. 3 గ్రాములు కూడా ఇవ్వలేదని జూపల్లి అన్నారు.



2వ పేజీలో...

10 మంది అగ్రనేతలు ఉండి

## ఏం లాభం..

**సొంత నేతలపై రాహుల్ గాంధీ ఫైర్**



మహోన్నత ఆశయంతో

## ఇందిరా డెయిరీ ఏర్పాటు

డిప్యూటీ సీఎం




ఒక్క ఛాన్స్ అంటున్న

## కాంగ్రెస్ నేతలు

2వ పేజీలో...

హైదరాబాద్, జూన్ 3, : త్వర లోనే కేబినెట్ విస్తరణ జరగబో తున్నం దున?ఆశావహు లంతా? ఎవరికి వారు గట్టి ప్రయత్నాల్లో ఉన్నారు. ఇప్పుడు గనుక కేబినెట్ బెర్త్ దక్కుంటే? ఇక ఈ టర్మ్‌లో ఛాన్స్ ఉండబోదని, ఆ తర్వాత పరిస్థితులు ఎలా ఉంటాయో? ఉండేదెవరో ఊడేదెవరూ అను కుంటూ? గాడ్ ఫాదర్స్‌ని ఆశ్రయిస్తున్నట్టు సమాచారం. ఇక మనసులో పెట్టుకుంటే కుదరదు. ఎక్కడో ఒకచోట పెద్దలకు చెప్పుకుని మంత్రి పదవి కోసం శక్తి వంచన లేకుండా ప్రయత్నిం చాలని ఎక్కువ మంది డిసైడ య్యారట. మరోవైపు ఇటీవల రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ వరుసగా రాష్ట్ర పార్టీ నేతలతో భేటీ అవుతున్నారు.

-వెంటనే రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలి
-మంథని మత్స్యశాఖ అధ్యక్షుడు పోతరవేని క్రాంతి



మంథని ప్రతినిధి, జూన్ 03: మంథని మున్సిపాలిటీ 6వ వార్డు పరిధిలోని బోయిన్ పేట్ కు వెళ్లే ప్రధాన రహదారి ని నిర్మించకపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, మున్సిపాలిటీకి అన్ని పనులు చెల్లిస్తున్న కూడా బోయిన్ పేట ప్రజల మీద అధికారులకు ఎందుకింత చిన్నచూపు అని మంథని మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు పోతరవేని క్రాంతి కుమార్ ప్రశ్నించారు.



బోయిన్ పేట్ ప్రజల మీద

## అధికారులకు ఎందుకింత చిన్న చూపు

2వ పేజీలో...

# ఒక్క ఛాన్స్ అంటున్న కాంగ్రెస్ నేతలు




నేతలతో ముఖాముఖి చర్చలు జరపడంతో? నాయకులు కొంత స్వేచ్ఛగా ఇంచార్జ్ దగ్గర తమ గోడు వెళ్ళబోసుకుంటున్నట్టు సమాచారం. అలాగే తమ మనసులోని కోరికల చిట్టా విప్పుతున్నారట. ఎమ్మెల్సీలకు మీనాక్షి నటరాజన్ అపాయింట్ మెంట్ ఇవ్వడంతో?వెళ్ళి కలుస్తున్నారు. కొందరు నేతలు డిసిసి అధ్యక్ష పదవులు అడిగితే? మరికొందరు మంత్రి పదవుల్ని కోరుతున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆదివారంనాడు ఇన్చార్జ్‌ని కలిశారు. తెలంగాణ ఉద్యమంలో పని చేశా, కాంగ్రెస్ పార్టీకి లాయల్ గా ఉంటున్నా? కాబట్టి నాకు మంత్రి పదవి ఇవ్వండి? పార్టీకి అక్కరకు వస్తానని మనసులో మాట చెప్పేశారట. ఈ క్రమంలోనే? మరో ఎమ్మెల్సీ? విజయశాంతి కూడా మీనాక్షి నటరాజన్‌ను కలిశారు. 15 నిమిషాలు ఇద్దరూ భేటీ అయ్యారు. బీసీ,.. మహిళా కోటాలో తన పేరును మంత్రి పదవికి సిఫార్సు చేయాలని మీనాక్షిని

**మొదటిపేజీ తరువాయి...**

విజయశాంతి కోరినట్టు తెలిసింది. వారం క్రితం.. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలంతా ఇన్చార్జ్‌ని కలిశారు. తమ జనాభా లెక్క ప్రకారం? ఇప్పుడు ఖాళీ ఉన్న ఆరు మంత్రి పదవుల్లో ఒకటి మాదిగలకు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్‌లో మీనాక్షికి లెటర్ ఇవ్వడంతోపాటు ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీ వెళ్ళి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేని కలిశారు. ఇలా? వీళ్లందరిదీ ఒకటే ఆలోచగా చెప్పుకుంటున్నారు.అధిష్టానం ఎలాగూ కేబినెట్ విస్తరణకు కసరత్తు చేస్తోంది. వస్తే వచ్చింది? పోతే పోయింది? మనం కూడా ఓ ట్రయల్ వేస్తే? తప్పు లేదుకదాఅన్నదే ఎక్కువ మంది నాయకుల అభిప్రాయంగా తెలుస్తోంది. కానీ? ఇక్కడే అసలైన డౌట్ వస్తోందట కొందరికి. రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్‌ని అడిగితే.. మంత్రి పదవులు ఇప్పిస్తారా? పదవులు ఎవరికి ఇవ్వాలో ఇన్చార్జే పార్టీ పెద్దలకు సూచిస్తున్నారా? ఆమెకు ఆ స్థాయి పవర్ ఉందా అని చర్చించుకుంటున్నాయి కాంగ్రెస్ వర్గాలు. పార్టీ పదవులంటే? నేరుగా పిసిసి అధ్యక్షుడికో, ఏఐసీసీలోనో చెప్పి రికమెండ్ చేయొచ్చు. కానీ? కేబినెట్ బెర్త్‌ల పవర్‌ని కూడా మీనాక్షి నటరాజన్‌కు ఇచ్చారా అలా లేనప్పుడు వీళ్ళంతా వెళ్ళి ఆమెను ఎందుకు కలుస్తున్నారన్నది పార్టీలోని కొన్ని వర్గాలను వేధిస్తున్న ప్రశ్న. కేబినెట్ విస్తరణ ఎప్పుడు జరుగుతుందో ఇప్పటికీ ఒక డేట్ అంటూ ఫిక్స్ అవలేదు. కానీ.. ఈ మీటింగులు, నాకు ఒక్క ఛాన్స్ ప్లీజ్ అన్న పోటా పోటీ విన్నపాలతో తెలంగాణ కాంగ్రెస్ రాజకీయం వేడెక్కుతోంది. అదే సమయంలో కేడర్లో సైతం గందరగోళం పెరుగుతోందట.

# సుప్రీంకోర్టు తీర్పుతో దిగివచ్చిన తమిళనాడు గవర్నర్

**మొదటిపేజీ తరువాయి...**



ఈ ఆమోదం ఊహించనదేనని, తాము మళ్లీ కోర్టును ఆశ్రయిస్తామేమోనని గవర్నర్ భయపడుతున్నారని అన్నారు. ఈ రెండు బిల్లులు తమిళనాడులోని పట్టణ మరియు స్థానిక సంస్థలకు వికలాంగుల నామినేషన్‌కు అవకాశం కల్పిస్తోంది. ఈ బిల్లులు 12,000మందికి పైగా వికలాంగులను ప్రభావితం చేయడమే కాకుండా వారికి సాధికారత కల్పిస్తాయి.సుప్రీంకోర్టు ఏం చెప్పిందంటే..: గవర్నర్ 10 బిల్లులను అడ్డుకోవడం చట్టవిరుద్ధం మరియు ఏకపక్షం అని ఏప్రిల్ 8న ఇచ్చిన తీర్పులో సుప్రీంకోర్టు పేర్కొంది. బిల్లులను ఆమోదించడానికి కోర్టు తన ప్రత్యేక అధికారాలను వినియోగించింది. బిల్లులను అసెంబ్లీ రెండు సార్లు ఆమోదించిందని, గవర్నర్ వాటిని ఆమోదించి ఉండాల్సిందని జస్టిస్ జె.డి.పార్ధివాలా మరియు జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఆయన నిర్ణయాన్ని తోసిపుచ్చుతున్నట్లు వెల్లడించింది. "అసెంబ్లీలో ఆమోదించిన 10 బిల్లులను గవర్నర్ సమ్మతి కోసం పంపించగా ఆయన తిరస్కరించారు. దీంతో అసెంబ్లీలో మళ్లీ ఆమోదించి పంపించారు. వాటిపై గవర్నర్ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. రాష్ట్రపతికి నివేదించామంటూ కాలయాపన చేస్తున్నారు. ఇలా చేయడం చట్టవిరుద్ధమే. అందుకే రెండోసారి పంపిన తేదీ నుంచే అవి గవర్నర్ సమ్మతి పొందినట్లు పరిగణిస్తున్నాం" అని ధర్మాసనం తీర్పు ప్రకటించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం.. బిల్లులను గవర్నర్ ఎప్పటిలోగా ఆమోదించాలన్నదానిపై ఎలాంటి కాలపరిమితి లేదు. ఫలానా సమయంలోగా నిర్ణయం తీసుకోవాలంటూ రాజ్యాంగం నిర్దేశించలేదు. కానీ, బిల్లులపై గవర్నర్ ఎటూ తేల్చకుండా సుదీర్ఘకాలం పెండింగ్‌లో పెడితే ప్రభుత్వ పరిపాలనలో అవరోధాలు ఎదురవుతాయని సుప్రీంకోర్టు ధర్మాసనం మండిపడింది. చట్టాలు చేసే శాసన వ్యవస్థకు అడ్డంకులు సృష్టించినట్లేనని ఆగ్రహం వ్యక్తం చేసింది. అందుకే బిల్లులపై గవర్నర్లు ఎక్కువకాలం పెండింగ్‌లో ఉంచకుండా మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని, ఈ మేరకు గడువు నిర్దేశిస్తున్నట్లు తేల్చిచెప్పింది.బిల్లుకు సమ్మతి తెలపడం లేదా రాష్ట్రపతికి నివేదించడం లేదా శాసనసభకు తిప్పిపంపడం మూడు నెలల్లో పూర్తి కావాలని వెల్లడించింది. గవర్నర్ వెనక్కి పంపిన బిల్లును అసెంబ్లీలో మళ్లీ ఆమోదించి గవర్నర్‌కు పంపిస్తే నెల రోజుల్లోగా కచ్చితంగా సమ్మతి తెలపాలని స్పష్టం చేసింది. ఈ టైమ్‌లైన్ పాటించే విషయంలో విఫలమైతే.. కోర్టుల జ్యుడీషియల్ రివ్యూకు గవర్నర్ సిద్ధపడాల్సి ఉంటుందని పేర్కొంది. తమిళనాడు అసెంబ్లీలో రెండోసారి ఆమోదం తర్వాత గవర్నర్‌కు పంపిన బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ద్వారా తమకు సంక్రమించిన అధికారాన్ని సుప్రీంకోర్టు ఉపయోగించుకుంది.

# భారత్‌తో సంబంధాలు పునరుద్ధరించాలి

**మొదటిపేజీ తరువాయి...**

దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనుకునే ఏ పార్టీ అయినా భారత్‌తో సమస్యలు సృష్టించిన వేర్పాటువాదులతో సంబంధాలు తెంచుకోకపోతే న్యూఢిల్లీతో.. కెనడా ఎప్పటికీ స్నేహపూర్వక మైన, బలమైన సంబంధాలను కొనసాగించలేదన్నారు. వేర్పాటువాదులతో సంబంధాలు తెంచుకోవడానికి ఇప్పటివరకు వివిధ రాజకీయ పార్టీలు ఎందుకు ఆలస్యం చేశాయో తనకు తెలియదని హార్పర్ అన్నారు. తన పదవీకాలంలో ఇటువంటి విషయాలకు దూరంగా ఉన్నామని.. ప్రస్తుత రాజకీయ పార్టీలు కూడా అదే విధానాన్ని పాటిస్తాయని తాను భావిస్తున్నానని తెలిపారు. ఎన్నోఏళ్లుగా కెనడాకు మిత్ర దేశంగా ఉన్న భారత్‌తో తిరిగి బలమైన సంబంధాలు ఏర్పరుచుకోవాలంటే ఇప్పటివరకు కెనడాకు, భారత్‌కు ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని, జిహాదీలు, యాంటీ-సెమిట్‌లు, ఖలిస్థానీలు వంటి విభజన సమూహాలను ప్రోత్సహించడం ఆపాలన్నారు. ఇవి మాత్రమే ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలకు పరిష్కారమని పేర్కొన్నారు. కన్జర్వేటివ్ పార్టీ నాయకుడు హార్పర్ 2006 నుంచి 2015 వరకు కెనడా ప్రధానమంత్రిగా ఉన్నారు. 1985 జూన్ 23న ఖలిస్థానీ ఉగ్రవాదులు ఎయిర్ ఇండియా విమానం కనిష్కపై బాంబు దాడి చేసిన ఘటనపై ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటుచేశారు. రి-టైర్డ్ జస్టిస్ జాన్ మేజర్ నేతృత్వంలోని ఆ కమిషన్ జులై 16, 2010న తన నివేదికను సమర్పించింది. ఈ దాడికి దారితీసిన వైఫల్యాలకు తమ ప్రభుత్వం తరఫున అప్పట్లోనే భారత్‌కు క్షమాపణలు తెలిపారు.

దశాబ్దాలతరబడి మిత్ర దేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య గత కొంతకాలంగా సంబంధాలు దెబ్బతిన్నాయి. ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందంటూ ఆయన ఆరోపించడంతో.. భారత్, కెనడాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. అనంతరం కెనడా ఎన్నికల్లో జోక్యం చేసుకోవడానికి భారత్ యత్నిస్తోందంటూ కెనడియన్ సెక్యూరిటీ- ఇంటెలిజెన్స్ సర్వీసు డిప్యూటీ డైరెక్టర్ సంచలన ప్రకటన చేశారు. దీంతో ఇరుదేశాల మధ్య దూరం మరింత పెరిగింది. కెనడా ప్రధానిగా ఉన్న మార్క్ కార్నీ ఎన్నికయిన తర్వాత ఆయన మాట్లాడుతూ.. భారత్‌తో సంబంధాలు పునరుద్ధరించుకోవడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పుడు మాజీ ప్రధాని వ్యాఖ్యలు కూడా తోడవ్వంతో సంబంధాల పునరుద్ధరణలో అడుగు పడ్డట్లుగానే భావిస్తున్నారు.

# రైతులకు రక్షణగా భూభారతి చట్టం

**మొదటిపేజీ తరువాయి...**

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం జూన్ 2 రోజున భూ భారతి చట్టం అమల్లోకి వచ్చింది. భూ సమస్యలను లేకుండా చేసేందుకు రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భూ భారతి చట్టం చరిత్రాత్మకం అని అన్నారు. భూ సంస్కరణలు తెచ్చింది మొదట కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. మొదటి చట్టం కాంగ్రెస్ దే.. రెండో చట్టం కూడా కాంగ్రెస్ పార్టీ చేసిందేనని స్పష్టం చేశారు. భూ సంస్కరణల చట్టం కూడా కాంగ్రెస్ తీసుకుని వచ్చిందని తెలిపారు. 2020 లో బీఆర్ఎస్ ధరణి చట్టాన్ని తీసుకొచ్చింది. ధరణి చట్టంతోనే సమస్యలు వచ్చాయన్నారు. కాంగ్రెస్ చట్టాలు రైతులకు మేలు చేస్తే.. బీఆర్ఎస్ చట్టాలు ప్రజలకు ఇక్కట్లను తెచ్చాయన్నారు. ధరణిలో కరెక్షన్ చేయడానికి కూడా అవకాశం లేకుండా చట్టం చేశారన్నారు. ధరణికి తాళం వేసుకుని కూర్చున్నారు..భూములు కబ్జా చేసి అక్రమాలకు పాల్పడి వాటిని మార్చకుండా చేసేందుకు ధరణికి తాళం వేసేశారు ఆనాటి పెద్దలు అని మండిపడ్డారు. అనాడు బూర్గుల రామకృష్ణ రావు గురించి ఎలా చెబుతామో నేడు పొంగులేటి గురించి కూడా అలా చెప్పుకోవాల్సి ఉంటుంది. గతంలో భూమికి పన్ను కట్టేవాళ్ళము. నేడు అది లేకుండా పోయింది. గతంలో జమాబంది వుండడం ద్వారా వివాదాలకు ఆస్కారం లేకుండా పోయింది. అసైన్ మెంట్ కమిటీలు లేకపోవడం వల్ల నష్టం కూడా జరిగిందని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల భూసమస్యలు పరిష్కారం కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని తీసుకొచ్చింది. భూ సమస్యలు లేని తెలంగాణ కోస ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతుల భూ సమస్యలు తీర్చాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి ఆర్వోఆర్ యాక్ట్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించదని భట్టి అన్నారు. భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేసింది. మానవీయ కోణంలో భూసమస్యలను పరిష్కరించాలని కోరింది. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్లనుంది. ఆయా గ్రామాల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించ నున్నారు. మండలాల వారిగా రెవెన్యూ



సదస్సుల షెడ్యూల్ ని ప్రకటించి ఏ రోజున ఏ గ్రామంలో సదస్సు జరుగుతుందనేది ప్రజలకు తెలిసేలా ప్రచారం చేస్తున్నారు. భూ భారతి చట్టం ద్వారా ధరణిలో పరిష్కారం కాని సాదా బైనామా, మిస్సింగ్ సర్వే నంబర్, రైతు వివరాలల్లో తప్పులు, డిజిటల్ సిగ్నిచర్ పెండింగ్, అసైన్డ్ టు పట్టా క్లాసిఫికేషన్, ప్రోహిబిటెడ్ జాబితా మార్పు, సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, భూసేకరణ సమస్యలు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ల మధ్య డిస్ప్యూట్ ఉన్న భూముల మార్పు, తదితర అంశాల కోసం భూ భారతి ఆర్వోఆర్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తెచ్చామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3,500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని పొంగులేటి చెప్పారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విప్లవాత్మక చట్టాన్ని తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా.. భూముల సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రభాగంలో నిలపాలన్నదే తమ లక్ష్యమని, ప్రజలు ఇచ్చిన శక్తి, ధైర్యంతో ముందుకు వెళుతున్నామని మంత్రి వ్యాఖ్యానించారు. రెవెన్యూ శాఖలో ఉన్న ఇబ్బందులు కష్టాలు ఈ భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. భూ సమస్యలన్నింటికీ భూ భారతి శాశ్వత పరిష్కారమని అన్నారు. అసాధ్యమైన వ్యవస్థలను సరిదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గత పాలకుల హయాంలో ఆర్థిక విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని చక్కదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.

# మహోన్నత ఆశయంతో ఇందిరా డెయిరీ ఏర్పాటు

**మొదటిపేజీ తరువాయి...**

మధిర : మధిర నియోజకవర్గంలో గొప్ప ఆశయంతో చేపట్టిన కార్యక్రమం ఇందిరా డెయిరీ అని, అధికారులు మనస్ఫూర్తిగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మంగళవారం మధిర క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్ తో కలిసి, డిఆర్డీవో, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. ఇందిరా డెయిరీ పథకంలో ప్రతి లబ్ధిదారునికి రెండు గేదెలు అందజేయాలని, సభ్యులు ఎటువంటి కాంట్రిబ్యూషన్ చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. కాంట్రిబ్యూషన్ కు సంబంధించి సభ్యులకు అధికారులు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరా డెయిరీ సభ్యులకు భూమి ఉండాలన్న నిబంధన ఏదీ లేదని, అసలు గేదెలు లేనివారికి ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రానున్న ఐదు నెలల లోపు నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తిస్థాయిలో ఇందిరా డెయిరీ పథకం ప్రారంభం కావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

పనులు వేగవంతం చేసేందుకు గేదెల కొనుగోలుకు పెద్ద సంఖ్యలో అధికారుల బృందాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ముజిమిల్ ఖాన్ ను ఆదేశించారు. గేదెల కొనుగోలు బృందంలో తప్పనిసరిగా ఒక విజిలెన్స్ అధికారి ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న గేదెలు, కొత్తగా రాబోతున్న గేదెలు వాటికి అవసరమైన పచ్చి గడ్డి, ఎండు గడ్డి వివరాల సమీక్ష నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గడ్డి అవసరం ఉన్న నేపథ్యంలో నిరుద్యోగులకు గడ్డి సరఫరాకు అవసరమైన అన్ని సహాయ చర్యలు చేపట్టి వారికి ఉపాధి తో పాటు పెద్ద సంఖ్యలో వస్తున్న గేదెలకు గడ్డిని సకాలంలో అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. పథకం పకడ్బందీగా చేపట్టి పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ సమీక్ష లో డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిటిడబ్ల్యుఓ విజయలక్ష్మి, ఎల్ డి ఎం శ్రీనివాస రెడ్డి, డివిహెచ్ఓ శ్రీనివాస రావు, డీఏఓ పుల్లయ్య, డిబిసిడిఓ జ్యోతి, ఇడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పైని సన్మానించిన గంగపుత్ర సంఘం నాయకులు



మంథని ప్రతినిధి,జూన్ 03: మంథని మండలం బెస్తపల్లి గ్రామం నుండి ఎస్పైగా ఎంపికైన సాకపురం దివ్యను బెస్తపల్లి గంగపుత్ర సంఘం నాయకులు మంగళవారం ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. గంగపుత్ర కులదైవం గంగాదేవి అమ్మవారి దర్శనం నిమిత్తం ఆమె స్వగ్రామానికి రాగా, గ్రామస్తులు ఆమెను సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తను ప్రస్తుతం భూపాలపల్లి జిల్లాలో రేగొండ మండలంలో విధులు నిర్వహిస్తున్నాని, జీవితంలో లక్ష్యం ఏర్పరచుకొని దానికి అనుగుణంగా కష్టపడితే విజయం సాధించవచ్చని ఆమె తెలిపారు. తన విజయం వెనుక తల్లిదండ్రులు శ్రీనివాస్, రమాదేవి, తన కుటుంబ సభ్యులు, గ్రామస్తుల సహకారం మరువలేనిదని ఆమె తెలిపారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా జీవితంలో ముందుకెళ్లాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుమ్ముల లక్ష్మీనారాయణ, తోకల రమేష్, గుమ్ముల సాగర్, మేడి లక్ష్మణ్, ధర్మాజి హనుమంతు, గుమ్ముల చిన్న రాజేశం, సంపత్, కమలేష్, సాయికుమార్, సతీష్, అశోక్, సంతోష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# 10 మంది అగ్రనేతలు ఉండి ఏం లాభం..

**మొదటిపేజీ తరువాయి...**

ఢిల్లీ,:సొంత నేతలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో పర్యటించారు. ముఖ్య నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పదిమంది కీలక నేతలు ఉన్నారు.. అయినా పార్టీని అధికారంలోకి తీసుకురాలేక పోతున్నారు. రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేయగలం అని డైలాగులు కొట్టడం కాదు.. పార్టీని పవర్‌లోకి తీసుకురాగలిగిన వారే ముఖ్య నాయకులు అని అన్నారు.

కీలక నేతలు ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దు.. ఈ పార్టీలో కొనసాగుతూ మరో పార్టీకి అనుకూలంగా పనిచేయొద్దు.. అలాంటి నేతలు ఉంటే.. నిర్భయంగా బయటకు వెళ్లొచ్చు. అలాంటి వారు మాకు అవసరం లేదు అని రాహుల్ గాంధీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పనిచేయడం లేదు కానీ.. సీఎం పదవి కోసం మాత్రం పదిమంది నేతలు పోటీ పడుతున్నారని సీరియస్ అయ్యారు. ఇక ఉపేక్షించేది లేదు.. పార్టీలో స్లీపర్ సెల్స్‌పై నిఘా పెట్టాం.. కనిపెట్టి కచ్చితంగా బయటకు పంపుతాం అని కీలక ప్రకటన చేశారు. క్షమశిక్షణ రాహిత్యాన్ని సహించేది లేదు అని అన్నారు. అంతకుముందు భోపాల్‌లోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఇందిరా గాంధీకి రాహుల్ గాంధీ నివాళులు అర్పించారు.

# టారిఫ్‌ల ఒప్పందాన్ని పూర్తిగా ఉల్లంఘించిన అమెరికా

**మొదటిపేజీ తరువాయి...**

ఇరుదేశాల మధ్య నిలిచిపోయిన వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించేందుకు ఇటీవల భారీ సుంకాలను తగ్గించడానికి అంగీకరించిన చైనా-అమెరికా ఉమ్మడి ప్రకటనను వాణిజ్య శాఖ ప్రస్తావించింది. "అమెరికా ఏకపక్షంగా కొత్త ఆర్థిక మరియు వాణిజ్య ఘర్షణలను రెచ్చగొట్టింది. ద్వైపాక్షిక ఆర్థిక మరియు వాణిజ్య సంబంధాలలో అనిశ్చితి మరియు అస్థిరతను మరింత తీవ్రతరం చేసింది" అని వాణిజ్యశాఖ ప్రకటనలో పేర్కొంది. చైనా తన నిబద్ధతకు కట్టుబడి ఉందని తెలిపింది. తన చట్టబద్ధమైన హక్కులు మరియు ప్రయోజనాలను కాపాడుకోవడానికి దృఢమైన నిశ్చయంతో బలమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొంది. ఈ చర్యలకు తగిన ప్రతీకారం తీర్చుకుంటామని అమెరికాను హెచ్చరించింది.గతవారం ట్రంప్ అమెరికాలో చదువుతున్న చైనా విద్యార్థుల వీసాలను రద్దు చేయనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. చైనా నుండి 2,75,000మందికి పైగా విద్యార్థులు అమెరికా క్యాంపస్‌ల్లో చదువుతున్నారు. జెనీవాలో ఉన్నత అధికారుల మధ్య జరిగిన చర్చల తర్వాత బీజింగ్, వాషింగ్టన్ గత నెలలో 90 రోజుల పాటు ఒకరిపై ఒకరు విధించుకున్న అధిక సుంకాలను తగ్గించుకునేందుకు అంగీకరించాయి. చైనా ఒప్పందాన్ని నెమ్మదిస్తోంది అని అమెరికా వాణిజ్య కార్యదర్శి హొవార్డ్ లుట్నిక్ పేర్కొనడంపై చైనా ఆగ్రహం వ్యక్తం చేసింది.

# బోయిన్ పేట్ ప్రజల మీద అధికారులకు ఎందుకింత చిన్న చూపు

**మొదటిపేజీ తరువాయి...**

ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా బోయిన్ పేట్ కు సంబందించిన అభివృద్ధి పనులను అలాగే వదిలేస్తున్నారని అన్నారు. బోయిన్ పేట్ కు నిర్మించే ప్రధాన రహదారి పనులు గత సంవత్సర కాలంగా నత్తనడకన చేస్తూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. రెండు నెలల క్రితం రహదారి నిర్మాణం కోసం కంకర వేసి వదిలేశా రని ఇప్పటి వరకు రహదారి పనులను చూసిన నాథుడే లేకపోగా ఆ వేసిన కంకర కూడా ఇటీవల కురుస్తున్న వర్షాలకు కొట్టుకపోయి గుంతలు పడి నీళ్ళు నిలిచిపోయి మనుషులు ఎవ్వరు నడవలేని స్థితిలో, వాహనాలు వెళ్ళలేని పరిస్థితి నెలకొందన్నారు. పొరపాటున వాహనదారులు రోడ్డుపైకి వెళితే అదుపు తప్పి పడిపోయి చాలా పెద్ద ప్రమాదాలకు గురైయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. బోయిన్ పేట గొల్లగూడెం నుండి పాలు, కూరగాయలు పండించి అమ్ముకునే రైతులకు రహదారి లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.. సంబంధిత అధికారులు అలసత్వం వహించడం సిగ్గు చేటు అన్నారు. వెను వెంటనే రహదారి పనులు పూర్తిచేసి బోయిన్ పేట్ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బోయిన్ పేట్ ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని క్రాంతి తీవ్రంగా హెచ్చరించారు.

# జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 03:** బడి వయస్సు గల పిల్లలు, బడి బయట పిల్లలు తప్పనిసరిగా పాఠశాలలో ఉండే విధంగా ప్రొ.,జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్యతో కలిసి పంచాయతీ, గ్రామీణాభివృద్ధి, విద్య, షెడ్యూల్డ్ కులముల సహకార, అభివృద్ధి, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల అభివృద్ధి, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులతో బడిబాట కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ వరకు జరగనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ నెల 6వ తేదీన అన్ని గ్రామాలలో, మున్సిపాలిటీలలో బడిబాట కార్యక్రమం ద్వారా చేపట్టబోయే కార్యక్రమాలపై గ్రామసభలు నిర్వహించి బడి బయట ఉన్న పిల్లలు, 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరిని పాఠశాలలో చేర్పించే విధంగా కార్యచరణ చేపట్టాలని, స్వయం సహాయక సంఘాలు, ఎ.ఎ.పి.సి. సభ్యులు, ప్రధానో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వసతిగృహాల సంక్షేమ అధికారులు, పాత విద్యార్థుల భాగస్వామ్యంతో మారుమూల ప్రాంతాలలో అవగాహన కల్పించాలని తెలిపారు. 7వ తేదీన ఇంటింటిని సందర్శించి బడి వయస్సు పిల్లలను నమోదు చేయాలని, జాబితా తయారు చేయాలని తెలిపారు. 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను బడిలో చేర్పించాలని, పాఠశాలలో విద్యార్థులకు కల్పించే సౌకర్యాలను వివరించాలని, భవిత కేంద్రాలకు పిల్లలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 11వ తేదీన 10వ తేదీ వరకు జరిగిన కార్యక్రమ పురోగతిపై చర్చించి, 12వ తేదీ నుండి కార్యచరణ ప్రకారంగా రోజువారి కార్యక్రమాలపై చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 12వ తేదీన పాఠశాలల పున్ణ ప్రారంభించబడి విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందని, బడిబాట కార్యక్రమం ఆవశ్యకత తెలిసేలా పండగ వాతావరణంలో పాఠశాలలను అందంగా ముస్తాబు చేయాలని, తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, ఏక రూప దుస్తుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించాలని, గత విద్యా సంవత్సరంలో విద్యా సంబంధిత అంశాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసలు అందించాలని తెలిపారు. 13వ తేదీన సామూహిక అక్షరాభ్యాసం, బాలసభల కార్యక్రమాలు నిర్వహించాలని, 16వ తేదీన అక్షరాభ్యాస మెరుగుదల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఉత్సాహపరుస్తూ సబ్జెక్టుల వారిగా రంగురంగుల పోస్టర్లతో తరగతి గదులను ఆకర్షణీయంగా తయారు చేయాలని, పిల్లలకు సరళమైన, సరదా కథలు వినిపించాలని, గ్రామాలలో విద్య అవశ్యకతను తెలియజేసేలా ప్లకార్డులతో ర్యాలీలు నిర్వహించాలని తెలిపారు. 17వ తేదీన సమ్మిళిత, బాలికా విద్యా దినోత్సవాన్ని నిర్వహించాలని, భవిష్యత్ ప్రణాళికలు, బాల్య వివాహాలు, పిల్లలపై వేధింపులకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించాలని, ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి తగు సౌకర్యాలు కల్పించి భవిత కేంద్రాలు, పాఠశాలలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, 100 శాతం బడి వయస్సు గల పిల్లలు పాఠశాలలో ఉండేలా చూడాలని తెలిపారు. 18వ తేదీన తరగతుల డిజిటలైజేషన్, మొక్కల పెంపకం అంశాలను నిర్వహించాలని, 19వ తేదీన క్రీడా దినోత్సవాన్ని నిర్వహించాలని తెలిపారు. జిల్లా, మండల, పాఠశాల స్థాయిలలో బడిబాట డెస్క్ ను ఏర్పాటు చేయాలని, స్థాయిల వారిగా ఇన్చార్జను నియమించి పిల్లలను బడిలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిశ్రమలలో, ఇటుక బట్టీలలో, హోటళ్లలో పని చేసే బాల కార్మికులను గుర్తించాలని, ముఖ్యంగా బాలికలు ప్రతి ఒక్కరూ పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు గ్రామాలలో ఉండే ప్రజాప్రతినిధులు, కుల పెద్దలు, స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకోవాలని, బడిబాట కార్యక్రమం ద్వారా అర్హత కలిగి 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు బడిలో ఉండే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అన్ని పాఠశాలలు, వసతి గృహాలలో పారిశుధ్యం నిర్వహించి బ్లీచింగ్ పౌడర్ పిచికారీ చేయాలని, పాఠశాలలు పున: ప్రారంభం నుండే వార్షిక ఫలితాలపై దృష్టి సారిస్తూ కార్యచరణ ప్రకారంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, ఉపాధ్యాయుల పనితీరుపై క్లస్టర్లుగా విభజించి సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ అధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, ఈ విషయంపై విస్తృత ప్రచారం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెక్ డ్యామ్ కూల్చివేతపై రాజకీయ దుమారం

**మాజీ మంత్రి వర్సెస్ ఎమ్మెల్యే**
**ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆదేశాలతో బ్రిడ్జిని ఎలా పేల్చివేశారన్న అల్లోల**
**తమకు ఎలాంటి సంబంధం లేదన్న బీజేపీ నేతలు**
**అనుచరులతో కలిసి ఇంద్రకరణ్ రెడ్డి ఆందోళన**
**నిర్మల్ లో ఉద్రిక్తత**



**జననినాదం,నిర్మల్ జిల్లా ప్రతినిధి 03:** నిర్మల్ జిల్లాలోని స్వర్ణ వాగుపై గల సాకేత జామ్ కూల్చివేతపై తీవ్ర రాజకీయ దుమారం రేగుతోంది. ఈ ఘటనపై మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ మంగళవారం తన అనుచరులతో కలిసి ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆదేశాలతో చెక్ డ్యామ్ ను అక్రమంగా కూల్చివేశారని ఆరోపించారు. దీనిపై కోర్టును ఆశ్రయిస్తామని ఆయన హెచ్చరించారు. సాకేర డ్యామ్ నిర్మాణం గత ప్రభుత్వ హయాంలో జరిగిందని, దీని కూల్చివేత వెనుక రాజకీయ కక్షసాధింపు ఉందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో బీజేపీ నేతలు అల్లోల వ్యాఖ్యలను ఖండించారు. చెక్ డ్యామ్ కూల్చివేతకు ఎమ్మెల్యే ఏలేటికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నారని చెప్పారు. చెక్ డ్యామ్ నిర్మాణాల్లో సాంకేతిక లోపాలు ఉన్నాయని. బ్యాక్ వాటర్ ముప్పుతో పలు కాలనీలు నీట మునిగే అవకాశం ఉన్నందున అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నాడని తెలిపారు. నిర్మల్ జిల్లాలోని స్వర్ణ వాగుపై జీఎస్ఆర్ కాలనీ సమీపంలో ఉన్న చెక్ డ్యామ్ను ఇరిగేషన్ అధికారులు గత నెల 29న బాంబులతో పేల్చివేశారు.

## జిల్లాలో 28 వేల 328 మంది రైతుల ఖాతాలలో 315 కోట్ల రూపాయల జమ



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 03:** జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 321 కేంద్రాలు ద్వారా 28 వేల 328 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 93 వేల 323 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 315 కోట్ల 12 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసిన 313 కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు 1 వేయి 500 మంది సిబ్బంది, హమాలీలు యజ్ఞంలా పని చేస్తున్నారని, నిత్యం 2 వేల నుండి 4 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 90 లారీల ద్వారా 2 వేల నుండి 3 వేల టన్నుల ధాన్యం పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 22 మిల్లులకు తరలించడం జరుగుతుందని, మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు 10 నుండి 20 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ

## రాష్ట్రంలో 20 లక్షల కొత్త రేషన్కార్డులు

**పదేండ్లలో ఒక్క రేషన్కార్డు కూడా ఇవ్వలె**
**కమీషన్ల కోసం మాత్రం కేసీఆర్ కాళేశ్వరం కట్టిండు**
**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తం**
**చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**



**జననినాదం,చెన్నూర్ 03:** రాష్ట్రంలో 20 లక్షలమందికి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను అందజేస్తుందని చెన్నూరు ఎమ్మెల్యే వివేకవెంకట్ స్వామి అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా చెన్నూరులోని 677 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, 526 ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రొసిడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. కమీషనర్ల కోసం మాత్రం కేసీఆర్ కాళేశ్వరం కట్టించారన్నారు. కేసీఆర్ సర్కార్ రాష్ట్రాన్ని దివాలా తీసింది. లక్షకోట్లతో ప్రాజెక్టును నిర్మించి కమిషన్లు దండుకున్నారు. ఆ పైసలతో రాష్ట్రంలోని అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించే అవకాశం ఉండేది. డబుల్ బెడ్రూమ్ ఇండ్ల ఇస్తామని పదేండ్లు ప్రజలను మోసం చేశారు. ప్రజా ప్రభు త్వం పచ్చిన ఏడాదిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం. అర్హులందరికీ ఇండ్లను అందిస్తాం. ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరు ఊహించని విధంగా పేదల కోసం సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందని ఆయన అన్నారు.

## రైతులను రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**నాణ్యమైన విత్తనాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయం**
**కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ వెల్లడి**



**జననినాదం,తిర్యాణి 03:** రైతులను రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జువ్వాజి అనిల్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం చింతపల్లి రైతు వేదికలో ఉచిత విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రైతులకు కంది, పెసర, వరి ప్రభుత్వం అందించిన విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన స్వయం సమృద్ధే లక్ష్యంగా రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రైతులకు ఐదు ప్రధాన పంటలకు సంబంధించిన వరి, కంది, పెసర, మినుము, జన్న నాణ్యమైన విత్తనాల కిట్లను ప్రభుత్వం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామల్లో స్థానిక వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో విత్తన కిట్లను పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ బలరాం, వ్యవసాయ అధికారి వినయ్, పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, విస్తరణ అధికారులు వినోద్ కుమార్, ముత్తయ్య, సాగర్, ఆయా గ్రామ పంచాయతీల రైతులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్మడానికి వెళ్తూ పట్టుపడ్డ ఇద్దరు వ్యక్తులు



**జననినాదం,బోథ్ 03:** మండల కేంద్రంలోని మార్కెట్ లో మంగళవారం రేండ్లపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు గంజాయి అమ్మకానికి తీసుకురాగా వారిని పట్టుకున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సె మాట్లాడుతూ.. ఆత్రం సోమన్న దగ్గర 100 గ్రాములు, సిడం గంగారాం దగ్గర 50 గ్రాముల గంజాయిని మార్కెట్ లో అమ్ముతుండగా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అంతేగాకుండా ఎవరైనా గంజాయి అమ్మకానికి ప్రయత్నించినా, గంజాయి పండించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## మొదటిసారిగా జన్నారానికి మహిళా ఎస్సై



**జననినాదం,జన్నారం03:** జన్నారం నూతన ఎస్సైగా గొల్లపెల్లి అనూషను రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు చేశారు. దీంతో మండలంలో మొదటి సారి మహిళ ఎస్సె నియామకం అయ్యారు. ఇక్కడ పనిచేసిన గుండేటి రాజ వర్ధన్ ను రామగుండం సీపీ కార్యాలయానికి వీఆర్ కు అటాచ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో విఆర్ గా విధులు నిర్వహిస్తున్న గొల్లపల్లి అనూష, జన్నారాం నికి బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేసిన రాజవర్ధన్ 2024 మార్చి లో బాధ్యతలు స్వీకరించి, ఇప్పటి వరకు 14 నెలల పాటు శాంతి భద్రతల పరిరక్షణ, దొంగలు పట్టుకోవడంలో ప్రత్యేక చొరవ చూపారు.

## షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారిగా దుర్గాప్రసాద్కు పూర్తి అదనపు బాధ్యతలు

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 03:** జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివఅద్ధి శాఖ అధికారిగా షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్ పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకఅత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. కాగా షెడ్యూల్డ్ కులముల అభివఅద్ధి శాఖ ఉపసంచాలకులుగా పని చేసిన పోటు రవీందర్రెడ్డి మే 31వ తేదీన పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ పాల్గొన్నారు



# పాఠశాలలు తెరిచే నాటికి పుస్తకాలు అందజేయాలి

## మండల విద్యాధికారి ఆడే ప్రకాష్



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి 03:** పాఠశాలలు తెరిచే నాటికి ప్రతి విద్యార్థి చేతిలో పుస్తకం ఉండాలి, ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుస్తకాలు తీసుకువెళ్లి విద్యార్థులకు అందజేయాలని మండల విద్యాధికారి ఆడే ప్రకాష్ అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మార్సీ ఉపాధ్యాయులకు పుస్తకాలను అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూపుస్తకాలు అందించినట్లయితే ప్రభుత్వ పాఠశాలల ఎన్రోల్మెంట్ పెరుగుతుందన్నారు. స్కూల్ డ్రెస్ కూడా అందించాలి, పాఠశాలలు తెరిచే నాటికి వంట మనుషులతో సమావేశం ఏర్పాటు చేసి నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు వడ్డించేటట్టు ప్రధానోపాధ్యాయుల బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులను ప్రతి ఉపాధ్యాయులు పోస్టర్ రూపంలో, కరపత్ర రూపంలో, బ్యానర్లు కట్టి ప్రచారం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సిసిఓ మహేందర్, ఎమ్మాస్ కోఆర్డినేటర్ అశ్విని, ఉపాధ్యాయులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా స్వీపర్ నిజాయితీ



దేవరకొండ రూరల్, జూన్ 03 : దేవరకొండ బస్ స్టేషన్‌లో మహిళా స్వీపర్ నిజాయితీ చాటుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాచర్లకు చెందిన సుబ్బారావు రూ.30 వేల విలువైన మొబైల్ ఫోన్‌ను దేవరకొండ బస్ స్టేషన్‌లో పోగొట్టుకున్నాడు. బస్ స్టేషన్‌లో స్వీపర్‌గా పనిచేసే ముత్తమ్మకు ఆ ఫోన్ దొరకగా డిపో అధికారులకు అందజేసింది. అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు విచారణ జరిపి మంగళవారం బాధితుడికి డిపో కార్యాలయంలో మొబైల్ ఫోన్ అందజేశారు. నిజాయితీ చాటుకున్న స్వీపర్‌కు ఆర్టీసీ అధికారులు అభినందనలు తెలిపారు. ఆర్టీసీ అధికారులకు, స్వీపర్‌కు బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు.

# సార్ సైలెన్స్ వెనుక స్ట్రాటజీ..



మెదక్, జూన్ 3: బీఆర్ఎస్. కేసీఆర్ సారథ్యంలో నడుస్తున్న ఆ పార్టీ అధికారంలో ఉన్నా..అపోజిషన్‌లో ఉన్నా..25 ఏళ్లుగా లైమ్‌లైట్‌లో ఉంటూ వస్తోంది. 14 ఏళ్ల పోరాటం, 10 పదేళ్ల అధికారమంతా..బీఆర్ఎస్, కేసీఆర్ చుట్టే తిరిగింది. ఇప్పుడు ఏడాదిన్నరగా అసలు సిసలు అపోజిషన్ రోల్‌లో ఉన్న బీఆర్ఎస్ సెంట్రిక్‌గానే రాష్ట్రంలో రాజకీయ రచ్చ నడుస్తోంది. కాకపోతే ఇప్పుడు బీఆర్ఎస్ కాస్త క్లిష్టమైన పరిస్థితులను ఫేస్ చేస్తోంది. అధికార పక్షం నుంచి కేసులు, ఆరోపణల బెడద ఓ వైపు ఉంటే..పార్టీలో ఇంటర్నల్ రచ్చ కాకరేపుతోంది. అయితే ఏం జరిగినా..ఎంత పెద్ద రచ్చ జరుగుతున్నా రెస్పాండ్ కాకపోవడం మాత్రం చర్చకు దారితీస్తోంది.కవిత లెటర్ రాశారు. ఆ లేఖ బయటికి వచ్చింది. ఆ తర్వాత ఆమె మీడియాతో మాట్లాడుతూ కోవర్టులు, దెయ్యాలన్న ప్రస్తావన తెచ్చారు. అంతటితో ఆగకుండా మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ నాతో పెట్టుకోవద్దంటూ వార్నింగ్ ఇచ్చారు.పైగా బీజేపీలో బీఆర్ఎస్ విలీనం కుట్ర అన్నారు..అయినా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం స్పందించడం లేదు. ఇది ఒక్కటే కాదు చాలా విషయాల్లో కేసీఆర్ మౌనంగానే ఉంటూ వస్తున్నారు. ఏ విషయంలోనూ ఆయన పెద్దగా రెస్పాండ్ కావడం లేదు. పార్టీలో ఇంత హడావుడి నడుస్తున్నా ఆయన ఎందుకు రియాక్ట్ కావడం లేదో ఆ పార్టీ నేతలకు అస్సలు అంతు చిక్కడం లేదట.కూతురు కవిత లిక్కర్ కేసులో విచారణ ఎదుర్కోవడం, తీహార్ జైలుకు వెళ్లి రావడం జరిగినా కేసీఆర్ పెద్దగా స్పందించలేదు. కేటీఆర్ ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ, ఈడీ విచారణను ఫేస్ చేశారు. ఇప్పుడు మరోసారి ఆయనకు ఏసీబీ నుంచి పిలుపొచ్చింది. అయినా ఈ కార్ రేస్ కేసుపై కేసీఆర్ ఒక్కసారి కూడా మాట్లాడలేదు. ఇక కాళేశ్వరం కమిషన్ ఏకంగా కేసీఆర్‌కే నోటీసులు జారీ చేసింది. జూన్ 5న వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసుల్లో పేర్కొంది. ఎప్పటిలాగే కాళేశ్వరం కమిషన్ నోటీసులు, విచారణపై కూడా కనీసం ఒక్క మాట కూడా మాట్లాడలేదు కేసీఆర్మొన్నా మధ్య వరంగల్‌లో నిర్వహించిన పార్టీ సిల్వర్ జూబ్లీ సభలో కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన కేసీఆర్ మళ్లీ ఫాంహౌస్‌కే పరిమితం అయ్యారు. ఏడాదిన్నర కాలంగా ప్రతిపక్ష నేతగా కేసీఆర్ మౌనంగానే ఉంటున్నారు. సాధారణంగా అధికారంలో ఉన్నప్పటి కంటే అపోజిషన్‌లో ఉన్నప్పుడే స్ట్రాంగ్ వాయిస్ వినిపిస్తుంటారు లీడర్లు. పైగా ప్రధాన పక్ష పార్టీ అధినేత, లీడర్ ఆఫ్ అపోజిషన్ అంటే రెగ్యులర్ ప్రెస్‌మీట్లు, అధికారాన్ని కార్నర్ చేయడం వంటివి ఉంటాయి.అలాంటిది ప్రతిపక్షంలోకి వచ్చినప్పటి నుంచి మౌనంగా ఉంటూనే అంతా నడిపించుకుంటూ వస్తున్నారు కేసీఆర్. అయితే ఇప్పటివరకు ఎలా ఉన్నా ఇప్పుడు మాత్రం కేసీఆర్ మాట్లాడాల్సిన అవసరం ఉందంటున్నారు పార్టీ నేతలు. కవిత లెటర్, బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అంటూ ఆమె చేసిన ఆరోపణలు, ఆ తర్వాత జరిగిన పరిణామాలు అన్నింటిపై కేసీఆర్ మాట్లాడితేనే అన్నింటికి తెరపడుతుందన్న అభిప్రాయం గులాబీ లీడర్ల నుంచి వినిపిస్తోంది.కాంగ్రెస్, బీజేపీ విమర్శలకు చెక్ పెట్టాలంటే కేసీఆర్ నోరు తెరవాల్సిందే అంటున్నారు నేతలు. ఇదే సమయంలో కేసీఆర్ మౌనం కూడా ఓ వ్యూహమే అన్నది మరి కొందరు నేతల వాదన. మరోవైపు కేసీఆర్ సైలెన్స్‌గా ఉండటం బీఆర్ఎస్‌కు లాభమా.? నష్టమా.? అనేదానిపై పార్టీలో ఒక్కొక్కరు ఒక్కో ఒపీనియన్ వ్యక్తం చేస్తున్నారట.కుటుంబంలో విభేదాలంటూ హడావుడి నడుస్తున్న టైమ్‌లో కేసీఆర్ మౌనంగా ఉండటం రాజకీయంగా పార్టీకి అంత మంచిది కాదంటున్నారు మరికొందరు లీడర్లు. అందుకే ఇంకా ఆలస్యం చేయకుండా బాస్ స్పందించి అవసరమైతే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని, లేదంటే ఈ వ్యవహారాన్ని తాడో పేడో తేల్చేయాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. లేదంటే అధికార కాంగ్రెస్‌తో పాటు బీజేపీకి ఈ వ్యవహారం అస్త్రంగా మారుతుందని..అంది బీఆర్ఎస్‌కు నష్టం చేస్తుందని పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారట.

# భూ భారతి సహాయక కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్




జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది జూన్ 3: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూ భారతి సహాయక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం పరిశీలించారు. భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో సిబ్బంది పని తీరును, ప్రజలకు అందుతున్న సేవలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 3వ తేది నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు భూ సంబంధిత సమస్యలు వేగంగా పరిష్కారానికి భూ భారతి రెవెన్యూ సదస్సులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చిన అభ్యర్థనలను సమయానికి పరిశీలించి, సంబంధిత తహసీల్దార్ కు సిఫారసు చేసి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తు లు నిష్పక్షపాతంగా పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. కేంద్రంలో నమోదు అయిన ఫిర్యాదులు, వాటి పరిష్కార స్థితిని కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సిబ్బందికి సూచనలు చేసి వచ్చిన దరఖాస్తును రిజిస్టర్ లో నమోదులు చేయాలని స్పష్టం చేశారు. కార్యాలయ పని వేళల్లో ప్రజలు సహాయక కేంద్రాన్ని సందర్శించి సలహాలు, సూచనలు పొందాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్లు హరిహర, శ్రీనివాస్, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కరిస్తా.. ఎమ్మెల్యే వివేక్

చెన్నూర్,: మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గ కేంద్రంలో ప్రజలకు పూర్తిస్థాయి తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తానని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు.ఈరోజు ఉదయం పట్టణంలోని 6వ, 12వ వార్డుల్లో నూతనంగా ఏర్పాటు చేసిన బోరు పంపులను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రతి ఇంటికి నీరందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# బతికపల్లి గ్రామంలో రైతు గుర్తింపు కార్డు ఫార్మర్ రిజిస్ట్రేషన్



పెగడపల్లి (ధర్మపురి) జూన్ 03 : జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని బతికపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా రైతులకు ఇచ్చే రైతు గుర్తింపు కార్డు కొరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఏఈఓ మల్లేశం తెలిపారు. ప్రతి రైతు రిజిస్టర్ అయ్యేంత వరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయబడునని పెగడపల్లి క్లస్టర్ ఏఈఓ మల్లేశం తెలిపారు.ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నిఖిల్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వం కృషి : షాబాద్ తహసీల్దార్

షాబాద్, జూన్ 3: రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని షాబాద్ తహసీల్దార్ ఎండీ అన్వర్ అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని పోలారం, బొబ్బిలిగామ గ్రామాల్లో సిబ్బందితో కలిసి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. అనంతరం రైతుల భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ ఎండీ అన్వర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టం ద్వారా పెండింగ్‌లో ఉన్న రైతుల భూ సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. భూముల రికార్డుల్లో తప్పులు, మిస్సింగ్‌లు, సర్వే నెంబర్‌లలో విస్తీర్ణంలో తప్పు, ఒప్పులకు సంబంధించి రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి సాధ్యమైనంత వరకు అక్కడే పరిష్కరించనున్నట్లు తెలిపారు. మండలంలోని 25 రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు గ్రామాల వారీగా అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.




# అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని దత్తత తీసుకున్న కృషి విజ్ఞాన కేంద్రం..



కమాన్ పూర్జూన్ 3: ముత్తారం మండలంలోనిఅడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని కృషి విజ్ఞాన కేంద్రం వారు దత్తత తీసుకున్నారు. మంగళవారం ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో జరిగిన రైతు అవగాహన సదస్సులో పాల్గొన్న రామగిరికృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు. డాక్టర్. ఏ శ్రీనివాస్ హెడ్ కెవికె. డాక్టర్ అర్చన ఎస్ఎంఎస్ అనిమల్ హస్బండ్రీ. డాక్టర్. నీరజన్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఐ సి ఏ ఆర్ హైదరాబాద్. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ. ఐటి శాఖ మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు ఆదేశానుసారం ఈ అడివి శ్రీరాంపూర్ గ్రామాన్ని దత్తత తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు సాధారణంగా ఎప్పుడు వేసి వరి పంట కాకుండా ఇతర కూరగాయలు . మరియు చిరుధాన్యాలు పప్పు దినుసుల పంటలు సాగు చేస్తూ రైతులు మంచి లాభాలు ఆర్జించి ఆర్థికంగా ఎదగాలని మరియు పెరటి కోళ్ల పెంపకం. పౌల్ట్రీ ఫార్మ్స్ ద్వారా. మరియు గొర్రెలు, ఆవులు, బర్రెలు. పెంచి వాటి ద్వారా ఆర్థికంగా రైతు లాభం పొందవచ్చని ఈ సందర్భంగా రైతులకు శాస్త్రవేత్తలు పలు సూచనలు సలహాలు చేయడం జరిగింది. అలాగే ఈ గ్రామాన్ని మూడు సంవత్సరాలు దత్తత తీసుకోవడం జరుగుతుందని శాస్త్రవేత్తలు శ్రీనివాస్ గారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీలేఖ గారు, సెక్రటరీ మల్లేశ్వరి, విద్యా కమిటీ చైర్మన్ చిగురు స్రవంతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, సింగల్ విండో డైరెక్టర్ పోతు పెద్ది రమణారెడ్డి.రైతులు మహిళా రైతులు పాల్గొనడం జరిగింది.

# ఆదివాసీ, గిరిజనులపై వేధింపులు ఆపకుంటే ఉద్యమిస్తాం : ఎమ్మెల్యే కోవ లక్ష్మి



**జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిది03:** కాంగ్రెస్ ప్రభుత్వంలో పోడు వ్యవసాయం చేస్తున్న రైతులపై అటవీ శాఖ అధికారులు అక్రమ కేసులు పెట్టి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తొత్తులుగా అధికారులు పనిచేస్తున్నారని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట అధికారుల వేధింపులకు నిరసనగా ఆదిమ, గిరిజన భూరక్షణ పోరాట కమిటీ, రాజ్ గోండ్ సేవా సమితి, గోండ్వాన పంచాయతీ రాయి సెంటర్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసీ గ్రామాల్లో అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ నిరసన తెలిపారు. ఆదివాసీల కోసం జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో గిరిజన హక్కులు సాధించిన అమరజీవి కుమ్రం భీం పోరాటాన్ని గుర్తు చేశారు. ఆదివాసీ గ్రామాలకు రహదారి నిర్మాణం కోసం అటవీ శాఖ అధికారులు అనుమతివ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసుల కోసం ఎప్పుడు అండగా ఉంటా అని, ఇప్పటికైనా అధికారులు స్వేచ్ఛగా గిరిజనుల హక్కులకు అడ్డు రాకుండా శాంతి యుతంగా ఉండాలన్నారు. లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వివిధ గిరిజన పోరాట సమితి, సంఘాలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భూ సమస్యలను పరిష్కరించేందుకే భూభారతి

## -మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్




మంథని ప్రతినిధి, జూన్ 03: భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నారని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భాగంగా మంథని మండలం పుట్టపాక గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. భూముల పత్రాలు సర్వేలు, రిజిస్ట్రేషన్లలో ఏర్పడిన లోపాలను సరిచేసి రైతులకు న్యాయం చేయడమే ఈ భూభారతి ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబు ఇచ్చిన హామీ మేరకు భూభారతి అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ రాంబాబు, ఆర్ ఐ సదయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు దక్కని ఇందిరమ్మ ఇండ్లు

## కాంగ్రెస్ నాయకుడు గోపాల్ నాయక్



కారేపల్లి, జూన్ 3 : పేదలకు ఇందిరమ్మ ఇండ్లు దక్కడం లేదని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకుడు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ సింగరేణి మండలాధ్యక్షుడు, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కమిటీ సభ్యుడు వాంకుడోత్ గోపాల్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వెంకిట్యాతండా గ్రామ పంచాయతీకి 12 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అందులో చాలామంది అనర్హులు ఉన్నట్లు తెలిపారు. ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ లోకి వచ్చిన వారే పెత్తనాలు చలాయించి నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు.పేదలకు దక్కాల్సిన ఇందిరమ్మ ఇండ్లను కొంతమంది నాయకులు డబ్బులు తీసుకుని సంపన్నులకు అంటగడుతున్నట్లు ఆరోపించారు. గత మూడు, నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న తనను కమిటీ సభ్యుడిగా చేర్చి తనకు తెలియకుండానే లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ విషయమై స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినట్లు, క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు న్యాయం జరిగేంత వరకు తాను పోరాడుతానని పేర్కొన్నారు.

# కొవిడ్ కొత్త కోడ్ ఏంటి..?



కరోనా.. పేరు వినిపించిన ప్రతిసారీ జనం గుండెల్లో తెలియని గుబులు మొదలవుతుంది. ఈ శతాబ్దంలో అతి పెద్ద మహమ్మారిగా నిలిచిపోయే ఇది ఒక్క భారత్‌నే కాదు, యావత్ ప్రపంచాన్నీ వణికిం చింది. మాయల మరాఠీలా తన రూపాన్ని మార్చుకునే స్వభావంతో ఈ వైరస్ సెకండ్ వేవ్‌లోనూ చాలా ప్రాణాలనే బలిగొన్నది. ప్రస్తుతం మళ్లీ కేసులు పెరుగుతున్న తరుణంలో ఇప్పుడు కొవిడ్ కొత్త వేరియంట్ ఏంటి, దాని బలమెంత, మన సన్నద్ధత ఎలా ఉండాలి లాంటి విషయాలను చెబుతున్నారు వైద్యనిపుణులు. ఇలాంటి సంద ర్భాల్లో అప్రమత్తంగా ఉండటమే మనకు శ్రీరామ రక్ష అంటున్నారు.
దేశంలో కరోనా కేసులు 4000 వరకు చేరుకున్నాయి. కొవిడ్ ఫస్ట్‌వేవ్ తర్వాత 2021లో ఒమిక్రాన్ రూపంలో, తదుపరి దాని ఉప వేరియంట్లుగా అప్పుడప్పుడు ఉనికి చాటుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంది. 2022-2023 మధ్య కాలంలో దాదాపుగా తగ్గుముఖం పట్టిన మహమ్మారి 2024 జనవరిలో మరోసారి జెఎన్.1 రూపంలో కాస్త గందరగోళం సృష్టించిన విషయం తెలిసిందే. అయితే ఈ వేరియంట్ ప్రజలపై పెద్దగా ప్రభావం చూపకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇదిలా ఉండగా కరోనా విసిరిన పంజాతో ఆరోగ్యంగా, ఆర్థికంగాను దెబ్బతిన్న జనం ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో తాజాగా మళ్లీ కేసులు నమోదవుతుండటం, 11 మరణాలు సంభవించడం ఆందోళనలకు గురిచేస్తున్నది. ఈ నేపథ్యంలో, ప్రస్తుతం వ్యాప్తి చెందుతున్న కరోనా వైరస్ స్వభావమేంటి, దాని లక్షణాలు, వైరస్ తీవ్రత, అందుబాటులో ఉన్న చికిత్స, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలకు సంబంధించి నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకోవడం మనందరం జాగ్రత్తగా ఉండేందుకు ఉపయోగపడుతుంది.
ఒమిక్రాన్ నుంచే: ప్రస్తుతం వ్యాప్తిస్తున్న కరోనా వేరియంట్లన్నీ ఒమిక్రాన్ నుంచి వచ్చినవే. ఇప్పుడు ఒమిక్రాన్ వేరియంట్ పూర్తిగా కనుమరుగైంది. కాని దాని ఉప వేరియంట్లు అయిన ఎంబీ1.10.1, ఎల్‌బీ1.3.1, ఎల్ఎఫ్7 మాత్రమే ఉన్నాయి. ఈ ఉప వేరియంట్ల నుంచి పుట్టుకొచ్చిన కొత్త వేరియంట్లే ప్రస్తుతం దేశంలో వ్యాప్తి చెందుతున్నాయి. ఈ రకాల్లో 72 జీనోమ్ సీక్వెన్స్‌లను గుర్తించారు. అందులో ముఖ్యంగా జేఎఫ్.7.9 అనే ఉప వేరియంట్ 25 సీక్వెన్స్‌లతో 35 శాతం కేసుల నమోదుకు కారణం అవుతున్నది. ఆ తరువాత ఎక్స్ఎఫ్‌జీ అనే వేరియంట్ 24 సీక్వెన్స్‌లతో 33.33 శాతం, ఎక్స్ఎఫ్‌కే అనే వేరియంట్ 15 సీక్వెన్స్‌లతో 20.83శాతం, జేఎన్.1 వేరియంట్ అతి తక్కువగా 2 సీక్వెన్స్‌లతో 2.78 శాతం వ్యాప్తి చెందుతున్నట్టు గుర్తించారు.
వ్యాప్తి వేగమే కానీ..: ఈ వేరియంట్లన్నీ ఒమిక్రాన్ నుంచి పుట్టుకొచ్చినవే కావడం వల్ల వాటికి వేగంగా వ్యాప్తి చెందే స్వభావం ఉంటుంది. కానీ లక్షణాలు మాత్రం చాలా స్వల్పంగా ఉంటాయి. అందువల్ల ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురికావల్సిన అవసరం లేదు. దవాఖానలో అడ్మిట్ అయ్యే పరిస్థితులు ఉండవు. లక్షణాలు అతి స్వల్పంగా ఉండటం వల్ల దాని ప్రభావం కూడా పెద్దగా ఉండదు.వీళ్లు జాగ్రత్త: సాధారణంగా ఇప్పుడు విస్తరిస్తున్న వేరియంట్లు తీవ్ర లక్షణాలకు కారణం కాకపోయినప్పటికీ కొందరు మాత్రం తప్పకుండ జాగ్రత్తలు తీసుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులున్నవారు, వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. వీరి కుటుంబసభ్యులు కూడా జాగ్రత్తలు పాటించాలి. ఇది అంటు వ్యాధి కనుక వీళ్లు కూడా అలర్ట్‌గా ఉండటం ముఖ్యం. అయితే ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున సహజంగానే జలుబు, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అన్నీ అవే అని కూడా ఆందోళన చెందవద్దు.స్వీయ ఐసోలేషన్: కరోనా లక్షణాలు ఉన్నవారు స్వీయ ఐసోలేషన్ పాటించడం మంచిది. రోగ నిర్ధారణ పరీక్షలు జరిగేవరకు ఐసోలేషన్‌లోనే ఉండాలి. పాజిటివ్ వస్తే వైద్యుల సలహా మేరకు మందులు వాడుతూ ఐదు నుంచి వారం రోజుల పాటు ఎవరితోనూ సంబంధాలు లేకుండా ఉండటం మంచిది. దాని వల్ల వైరస్ వ్యాప్తిని అరికట్టవచ్చు.లక్షణాలు: గతంలో వచ్చిన కరోనా వైరస్‌లో కనిపించిన లక్షణాలే ఇప్పుడూ కనిపిస్తున్నాయి. అయితే చాలామందిలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. పరీక్ష చేస్తే తప్ప వైరస్ నిర్ధారణ జరగదు. వైరస్ వ్యాపికి ఇది కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. అయితే ఈ వేరియంట్‌లో సీజనల్ లక్షణాలే ఎక్కువగా కనిపిస్తాయి.అవేంటంటే: జలుబు. ముక్కు కారడం. దగ్గు. జ్వరం. ఒళ్లు నొప్పులు. తలనొప్పి. నీరసం.మూడు రోజుల్లో పరీక్షలు ప్రస్తుతం నమోదవుతున్న కరోనా వేరియంట్లలో దాదాపు అన్నీ సీజనల్ లక్షణాలే ఉంటున్నాయి. దీనిలో శ్వాస వ్యవస్థను ప్రభావితం చేసేవి పెద్దగా లేవు. అందుకని జలుబు, దగ్గు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి. మూడు రోజులైనా లక్షణాలు తగ్గకపోతే అప్పుడు కరోనా పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం.

# అడ్డంగా బుక్కైన సన్నీ..

హైదరాబాద్, జూన్ 3: భయ్యా సన్నీ యాదవ్ .. ఈపేరు తెలుగు రాష్ట్రాల్లో పెను దుమారం రేపుతోంది. మీడియా ఛానెల్స్ అయితే వరుస కథనాలతో ఓ రేంజ్ లో ఉతికి ఆరేస్తున్నాయి. తెలంగాణలో నల్గొండ జిల్లాకు చెందిన ఇతను ఓ యూట్యూబర్. బైక్ రైడర్. దేశ , విదేశాలకు బైక్ పై తిరుగూ అక్కడ సంస్కృతీ సంప్రదాలను ఎక్స్ ఫ్లోర్ చేస్తూ వీడియోలు చేస్తుంటాడు. అలా తీసిన వీడియోలను భయ్యా సన్నీ యాదవ్ పేరుతో ఉ న్నయ్యూట్యూబ్ ఛానెల్ లో పబ్లిష్ చేస్తుంటాడు. ఈ నేపథ్యంలో ఇటీవల సన్నీ బైక్ పై పాకిస్థాన్ వెళ్లాడు. అక్కడ వివిధ ప్రాంతాలు తిరుగూ వీడియోలు చేసాడు. ఇప్పుడు ఈ పర్యటన వివాదంగా మారింది. ఎన్ ఐఏ కి అనుమానం రావడంతో సన్నీని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం..హర్యానాకు చెందిన జ్యోతి మల్హోత్రాను ఇటీవల ఎన్ ఐఏ అదుపులోకి తీసుకుని విచారిస్తున్న విషయం తెలిసిందే. యూట్యూబర్ ముసుగులో దేశభద్రతకు ముప్పువాటిల్లే సమాచారం పాక్ ఉగ్రవాదులకు లీక్ చేసిందనే ఆరోపణలపై జ్యోతి మల్హోత్రా ఎన్ ఐఏ అదుపులో ఉంది. విచారణ జరుగుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా అదే కోవలోకి భయ్యా సన్నీ యాదవ్ చేరారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం ఇటీవల బైక్ పై పాకిస్తాన్ వెళ్లిన సన్నీయాదవ్ సుమారు ఆరునెల పాటు పాకిస్తాన్ లో వివిధ ప్రాంతాలు తిరుగుతూ ,వీడియోలు చేస్తూ ..సరిగ్గా పెహల్గామ్ దాడికి 12రోజులు ముందుగా పాకిస్తాన్ నుంచి హైదరాబాద్ కు వచ్చినట్లు సమాచారం.వ్లాగర్ అన్నాక మరో దేశం వెళ్లడం తప్పులేదని అనుకోవచ్చు. కానీ సరిగ్గా ఏడు నెలల క్రితం పాకిస్తాన్ లో జకీర్ నాయక్ తో భయ్యా సన్నీ యాదవ్ ఓ సమావేశంలో పాల్గొనడం, అక్కడ జకీర్ తో వన్ టూ వన్ మాట్లడటం పెనుదుమారం రేపుతోంది. ఎందుకంటే ఈ జకీర్ నాయక్ ఓ ముస్లిం మత ప్రభోధకుడు. ఇతని ప్రసంగాలు మతాల మధ్య విద్వేశాలను రెచ్చగొట్టేలా ఉండటంతో భారత్ ఇతనిని దేశ బహిష్కరణ చేసింది. ఇతని వీడియోలను నిషేధించింది. అంతేకాదు జకీర్ పై ఎన్ ఐఏ ఛార్జిషీట్ దాఖలు చేసింది. రెడ్ కార్నర్ నోటీసులు సైతం ఇచ్చింది. కానీ అరెస్ట్ నుంచి తప్పించుకుని ఇతర దేశాల పౌరసత్వం సాకుగా చూపి తిరుగున్నాడు ఈ దేశ శత్రువు. అంతలా భారత్ లో ఆంక్షలు విధించిన జకీర్ తో గత ఏడాది అక్టోబర్ 28వ తేదిన పాకిస్తాన్ పర్యటనలో ఉన్న సన్నీ యాదవ్ కలిశారు. జకీర్ ప్రసంగిస్తున్న సమావేశంలో పాల్గొన్నారు. ఇప్పుడు ఆ వీడియో వైరల్ కావడంతో అనేక అనుమానాలు బలపడుతున్నాయి.జకీర్ సమావేశం లో సన్నీయాదవ్ జకీర్ ను ఓ ప్రశ్న అడుగుతాడు. హిందూ ధర్మం ప్రపంచానికి చాలా ఇచ్చింది. యోగా పేరుతో పిట్ నెస్, ఆయుర్వేదం తో ఆరోగ్యం, వేదా ద్వారా జ్ఞానాన్ని ఇస్తోంది. మరి మీ ఖురాన్ ప్రపంచానికి ఏం ఇస్తుంది..? అనే ప్రశ్న జకీర్ ను అడుగుతాడు సన్నీ యాదవ్. జకీర్ మాట్లడుతూ.. మీ హిందువుల్లో ఎంతమంది యోగా చేస్తున్నారు అని సన్నీని ప్రశ్నిస్తాడు. 1లేదా 2శాతం ఉంటారని సన్నీ సమాధానం చెబుతాడు. జకీర్ మాట్లడుతూ.. మా ముస్లింలు రోజులో ఐదుసార్లు ఖురాన్ చదువుతారంటూ మొదలు పెట్టి ఖురాన్ ప్రసిద్ధి గురించి, హిందూ ధర్మంతో పోల్చుతూ అవహేళన చేసేలా మాట్లడతాడు. ఇప్పుడు ఈ వీడియో వైరల్ గా మారింది.జకీర్ సమావేశంలో సన్నీపై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. జకీర్ సమవేశం అంటే ప్రత్యేకంగా ఓ మతానికి చెందిన అంతరంగిక సమావేశంలా ఉంటుంది. అతి కొద్దిమందిని మాత్రమే జకీర్ తో మాట్లడేందుకు అనుమతిస్తారు. సమావేశానికి ఇతర మతస్థులను రానివ్వరు. ఈ నేపథ్యంలో సన్నీ ఎలా ఈ సమావేశంలోనికి వెళ్లగలిగాడు. నేరుగా జకీర్ ను ప్రశ్నించాడంటే ఆ ప్రశ్నల వెనుక ఎవరున్నారు..? ఒక్కడుగా అంత సహసం చేయలేడు. అంతలా నమ్మకంగా ఉన్నాడంటే సన్నీ యాదవ్ వారికి ఏం సహకరిస్తున్నాడు. ఇవే అనుమానాలు ఈరోజు ఎన్ ఐఏ అదుపులో సన్నీ యాదవ్ విచారణ ఎదుర్కొనే పరిస్థితికి తీసుకొచ్చాయి.సన్నీ యాదవ్ ను ఎన్ ఐఏ అదుపులోకి తీసుకున్న తరువాత సన్నీ తండ్రి మీడియాతో మాట్లడుతూ ఫిబ్రవరి నెలలో నా కొడుకు సన్నీ పాకిస్తాన్ వెళ్లాడు. నెలన్నర మాత్రమే ఉండి మార్చిలో ఇండియా వచ్చేశాడని చెబుతున్నాడు. ఫిబ్రవరిలో వెళితే అక్టోబర్ లో జకీర్ తో సమావేశంలో ఎలా సన్నీ పాల్గొన్నాడు..? ఇదిలా చెన్నైలో తన స్నేహితుడు చెర్రీ మాట్లడుతూ సన్నీ యాదవ్ నన్ను కలవడానికే చెన్నై వచ్చాడని ,తప్పుడు ప్రచారం చేయొద్దంటూ , నిన్న ఓ వీడియో పోస్ట్ చేశాడు. ఈరోజు జకీర్ వీడియో వైరల్ కావడంతో, తాను పోస్ట్ చేసిన వీడియో డిలీట్ చేసేశాడు చెర్రీ. ఇలా ఎందుకు చేశాడు. ఇవే అనేక అనుమానాలకు తావిస్తోంది. జ్యోతి మల్హోత్రాలా సన్నీ కూడా పాక్ తీవ్రవాదులతో చేతులు కలిపాడా, లేక కాకతాళియంగా ఇవన్నీ జరిగాయా అనేది ఎన్ ఐఏ విచారణలోనే తేలాల్సి ఉంది.

# కార్మికులే మార్కెట్లకు పునాది.. ఒడితల ప్రణవ్ బాబు..



- రైతులకు అండగా ఉంటాం
- మార్కెట్ వ్యవస్థపై నమ్మకం కలిగేలా కృషి చేస్తాం.
- దడ్వాయి,హమాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

జమ్మికుంట జూన్ 3: మార్కెట్ల అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలను త్వరలో తీసుకొస్తున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలో గల వ్యవసాయ మార్కెట్ లో కార్మికులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులే మార్కెట్లకు పునాది అని వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుం టుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మూడేళ్ల పాటు ఎదురుచూసిన పాలకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసుకున్నామని, ప్రభుత్వానికి రైతులకు వారధిగా ఉంటూ వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని తెలిపారు. దడ్వాయి,హమాలి వారి విజ్ఞప్తి మేరకు మార్కెట్ లో నెలకొన్న సమస్యల పరిష్కారాలకు, వారు అడి గిన వాటికి అభివృద్ధి పనులకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

బీజేపీ,బీఆర్ఎస్ దొందూ దొందే..ప్రణవ్

రాష్ట్రంలో కుస్తీ,దేశంలో దోస్తీ అన్నట్టు బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు వ్యవహరిస్తున్నాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సాక్ష్యాత్తు కేసీఆర్ కూతురు కవిత, చెప్పిన మాటలు బీజేపీ నాయకులు దాన్ని ఆమోదించడం చూస్తే వారి దోస్తీ ఏ విధంగా ఉందో ప్రజలకు ఇప్పుడు అర్థం అవుతుందని అన్నారు. గతంలో ఎన్నికల సమయంలో ఈ విషయంపై అనేక సార్లు తాను మాట్లాడానని ఇప్పుడది రుజువైందని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, సెక్రెటరీ, హమాలీ దడ్వాయి సంఘం అధ్యక్షులు, కాటన్ మిల్ అసోసియేషన్,మాజీ అధ్యక్షులు,జమ్మికుంట పట్టణ,మండల నాయకులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...




# ప్రజా సమస్యల పరిష్కారానికి భూ భారతి

## భూ భారతి ద్వారా ఏండ్ల నాటి సమస్య పరిష్కారం

## భూ భారతి కార్యక్రమంలో జువ్వాడి నర్సింగ్ రావు



మెట్ పల్లిజూన్ 3: మెట్ పల్లి మండలం విట్టం పేట గ్రామంలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి వచ్చిన వినతుల స్వీకరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా అభివృద్ధి సంక్షేమం ద్యేయంగా కృషి చేస్తుందని, గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి ద్వారా ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, ఆ ఇబ్బందులను తొలగించేందుకు ప్రజా సమస్యల పరిష్కా రానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువ చ్చిందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మాజీ ఆకులలింగారెడ్డి, మండల రెవన్యూ అధికారులు, గ్రామ కార్యదర్శి , చిరంజీవి , రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్, జూన్ 3 : ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి శంభీపూర్‌లోని ఎమ్మెల్సీ రాజు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా తమ తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లడంతోపాటు వాటిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ప్రజా సమస్యల పరిష్కరమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీనిచ్చారు.కాగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు ఆహ్వాన పత్రికలను అందజేశారు

# రిజర్వేషన్ రూల్స్ పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి



హైదరాబాద్, జూన్ 3 : ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో రిజర్వేషన్ నిబంధనలు పాటించని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎస్సీ ఎస్టీ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లోని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణలోని ప్రముఖ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు ప్రస్తుత ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ బి క్యాటగిరీ (మేనేజ్‌మెంట్ కోటా), సి క్యాటగిరీ (ఎన్నారై కోటా) సీట్లను కోట్లకు విక్రయిస్తున్న దారుణమైన పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యనువ్యాపారంగా మార్చినఈ ప్రైవేట్‌కళాశాలలపై తక్షణ మే విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


# కొనసాగుతున్న పెద్దమ్మ తల్లి కొలుపు ఉత్సవాలు



కమాన్ పూర్ కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి పల్లె గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి కొలుపు ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ముదిరాజ్ కుల బాంధవులు పిల్లి పల్లెలో డప్పు చప్పుళ్ల మధ్య జోగు వేసుకొని తిరుగుతూ అమ్మవారి ఒడిబియ్యాన్ని సేకరించారు. అనంతరం ఆ బియ్యాన్ని అమ్మవారికి సమర్పించారు. గత రెండు రోజులుగా కొనసాగుతున్న ఈ ఈ అమ్మవారు ఉత్సవాలు ఈనెల 5వ తేదీన బలి కార్యక్రమం తో ముగియనున్నాయి. ఇప్పటికే పిల్లి పల్లకి చెందిన వివిధ గ్రామాల్లో నివసిస్తున్న ముదిరాజ్ కుల బాంధవులు పిలిపల్లెకు చేరిపోయారు. కొలుపు ఉత్సవాల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణ నెలకొంది. పెద్దమ్మతల్లి ఆలయాన్ని పూర్తిస్థాయిలో ముస్తాబు చేశారు.

## భూభారతి గ్రామ సదస్సు ను తనఖీ చేసిన కలెక్టర్

జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి జూన్ 3: భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఆధారంగా రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించిన భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం భూపాలపల్లి మండలం, వజినేపల్లి గ్రామంలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సును ఆకస్మిక తనిఖీ చేసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టంపై ఏప్రిల్ మాసంలో అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. అనంతరం రేగొండ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి విజ్ఞాపనలు, సలహాలు, సూచనలు తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఈ నెల 3వ తేదీ 20వ తేది వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తు రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి పట్టాలు జారీ చేస్తామని తెలిపారు. ప్రజలు రెవెన్యూ సదస్సులలో తమ భూ సమస్యలపై దరఖాస్తు ఇవ్వాలని సూచించారు.



# లాటిన్ అమెరికా యోధుడు జోస్ ముజికా

## స్వప్నం, పోరాటం, వారసత్వం

ఉరుగ్వే మాజీ అధ్యక్షుడు జోస్ 'పెపె' ముజికా 89వ ఏట 2025 మే 13న మరణించారు. అతడి జీవిత సహచరి, ఉద్యమ సహచరి లూసియా టొపోలన్‌స్కీ గతంలో గెరిల్లా యోధురాలు, సెనేటర్ కూడా. ఒక గెరిల్లా యోధుడి నుండి దేశాధ్యక్షుడి దాకా కొనసాగిన ముజికా జీవనయానం చాలా ప్రత్యేకమైనది. సంవత్సరాల తరబడి ఒంటరిగా ఖైదు జీవితాన్ని అనుభవించాడు. ఆ తర్వాత ప్రజల హృదయాలను గెలుచుకున్న నేతగా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందాడు. ఉరుగ్వే లోని మాంటెవిడియోలో ముజికా 1935 మే 20న జన్మించాడు. వాళ్ళది ఒక మధ్యతరగతి కుటుంబం. ఎనిమిదేళ్ళకే తండ్రిని పోగొట్టు కున్నాడు ముజికా. దాంతో తన పొట్ట పోసుకోడానికి అన్ని రకాల పనులనూ చేయాల్సి వచ్చింది. రొట్టెలు ఇళ్ళకు సరఫరా చేయడం నుంచి పువ్వులు అమ్మడం వరకూ రకరకాల పనులు చేశాడు.

యుక్తవయస్సు వచ్చాక కొద్దికాలం పాటు మధ్యేవాద-మితవాద పార్టీ అయిన నేషనల్ పార్టీలో పని చేశాడు. ఆ పార్టీ రాజకీయాల పట్ల విముఖత ఏర్పడి ప్రత్యామ్నాయ రాజకీయాల అన్వేషణలో పడ్డాడు. 1959లో జరిగిన క్యూబన్ విప్లవం ముజికాను ఎంతో ఉత్తేజితుడిని చేసింది. 1962లో తన 27వ ఏట ఇతరులతో కలిసి ముజికా నేషనల్ లిబరేషన్ మూవ్‌మెంట్ (ఎం.ఎల్.ఎన్-టి) అనే సంస్థను స్థాపించాడు. అది ఒక గెరిల్లా ఉద్యమం. ఉరుగ్వేలోని నియంతృత్వ ప్రభుత్వాన్ని కూలదోయడమే దాని లక్ష్యం. తన విప్లవ జీవిత కాలంలో ముజికా నాలుగు సార్లు పట్టుబడ్డాడు. ఆరు సార్లు తూటాలు శరీరం లోంచి దూసుకుపోయినా బతికాడు. జైలు నుండి రెండు సార్లు తప్పించుకున్నాడు. దీర్ఘకాలం క్రూరమైన నిర్బంధాన్ని తట్టుకున్నాడు. ఉరుగ్వే లోని సైనిక నియంతృత్వ పాలనలో అతడిని దారుణంగా చిత్రహింసలు పెట్టారు. తన 14 సంవత్సరాల జైలు జీవితంలో పదేళ్ళ పాటు ఒక లోతైన నూతిలో ఒక్కడే నిర్బంధించబడ్డాడు. 1985లో సైనిక పాలన అంతం కావడంతో గెరిల్లా యోధులందరికీ క్షమాభిక్ష లభించింది. దాంతో ముజికా బైట పడ్డాడు. సెనేట్ నుంచి అధ్యక్ష స్థానం దాకా: విడుదల అనంతరం ముజికా సాయుధ పోరాట మార్గాన్ని విడనాడాడు. ప్రజాతంత్ర రాజకీయాలవైపు మొగ్గు చూపాడు. మూవ్‌మెంట్ ఆఫ్ పాపులర్ పార్టిసిపేషన్ (ఎం.పి.పి) అనే పార్టీని ఇతరులతో కలిసి స్థాపించాడు. అది ఒక విశాల ప్రాతిపదికన ఏర్పడ్డ వామపక్ష సంఘటన. 1994 లో ముజికా ఛాంబర్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ (ప్రజాప్రతినిధుల సభ)కు ఎన్నికయ్యాడు. ఆ తర్వాత సెనేట్‌కు ఎన్నుకోబడ్డాడు. పార్లమెంటులో అతడు ఒక సూత్రబద్ధమైన నాయకుడిగా నిజాయితీగా, నిరాడంబరంగా జీవించే నేతగా గౌరవాన్ని పొందాడు. 2009లో ముజికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. తనకు కేటాయించిన అధ్యక్ష భవనంలో ఉండడానికి తిరస్కరించి దేశ రాజధాని మాంటెవిడియో శివార్లలో తనకున్న చిన్న రేకుల షెడ్డు ఇంటిలోనే ఉండడానికి ఇష్టపడ్డాడు. అధ్యక్షుడిగా తనకు వచ్చే జీతంలో 90 శాతం వరకూ దానంగా ఇచ్చేవాడు. "రాజకీయవేత్తలు తమ ప్రజల మాదిరిగా జీవించాలే తప్ప ప్రత్యేక స్థాయి గల కొద్ది మందిలా ఉండకూడదు" అని చెప్పేవాడు. 2010-15 మధ్య అధ్యక్షుడిగా ఉన్న కాలంలో ఉరుగ్వేను మార్చడానికి ముజికా ఎన్నో చర్యలు చేపట్టా డు. క్రమం తప్పకుండా వేతనాలను పెంచాడు. పేదరికంలో ఉన్న జనాభా సగానికి పైగా దాన్నుంచి బైట పడ్డారు. పేదరికపు రేటు 7 శాతానికి తగ్గింది. నిరుద్యోగం గణనీయంగా తగ్గింది. జిడిపి సుమారు 5.4 శాతం పెరిగింది. అబార్షన్‌ను చట్టబద్ధం చేయాలన్న దీర్ఘకాలిక డిమాండ్‌ను ఆమోదించి చట్టం చేశాడు. మరిజువానాపై ప్రభుత్వ నియంత్రణ అమలు చేసి మాదకద్రవ్య వ్యాపారులకు కళ్ళెం వేశాడు. నయా ఉదారవాదం చెప్పే నియమాలకు కట్టుబడకుండా ముజికా తన విధానాలను అమలు చేశాడు. నయా ఉదారవాదానికి, అది పెంచి పోషించే వినిమయతత్వానికి ముజికా బద్ధ వ్యతిరేకి. "ఇంకా ఇంకా ఎక్కువ సంపాదించాలనుకున్నవారే నిజమైన పేదవాళ్ళు" అని ముజికా ప్రకటించాడు. పర్యావరణ పరిరక్షణకు, పర్యావరణ హిత అభివృద్ధికి ముజికా కట్టుబడి వ్యవహరించాడు. నేడు ఉరుగ్వే ప్రపంచం లోనే పర్యావరణానికి అత్యంత అంకితభావంతో కట్టుబడిన దేశంగా ఉంది. ఆ దేశంలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో 98 శాతం బయో మాస్ నుండి, గాలి నుండి, సూర్యుడి నుండి వస్తుంది. ఉరుగ్వే చట్టాల ప్రకారం ఒకసారి అధ్యక్షుడైనవాడు వరుసగా రెండు సార్లు ఆ పదవిలో ఉండకూడదు. ఆ నిబంధనను అనుసరించి ముజికా పదవి నుండి వైదొలగాడు. ఐతే, ఆ సమయానికి 60 శాతం ప్రజానీకం ముజికా విధానాలకు ఆమోద ముద్ర వేశారు. ముజికా 2020 వరకూ సెనేటర్‌గా కొనసాగాడు. జీవితాంతమూ అతడు లాటిన్ అమెరికా ఐక్యతనే కోరుకున్నాడు. లాటిన్ అమెరికా ఖండం లోని తక్కిన వామపక్ష, అభ్యుదయ వాదులందరికీ ముజికా స్ఫూర్తి నిచ్చాడు. 2024లో ముజికాకు అన్నవాహిక వద్ద క్యాన్సర్ సోకినట్టు నిర్ధారించారు. తన అనారోగ్యాన్ని లెక్క చేయకుండా ముజికా 2024 ఎన్నికల్లో తమ అభ్యర్థి యమాందు ఒర్సి గెలుపు కోసం ప్రచారం చేశాడు. జనవరి 2025 లో ముజికా ఇక తనకు వైద్యం వద్దని తిరస్కరించాడు. "ఒక సైనికుడు ఎప్పుడో ఒకప్పుడు విశ్రాంతి తీసుకోవాలి" అన్నాడు. ముజికా మరణం లాటిన్ అమెరికా లోను, ప్రపంచ ప్రజల్లోను విషాదాన్ని నింపింది. పేదలకు, శ్రామిక వర్గానికి అనుకూలంగా ఉండే రాజకీయాల సమున్నత వారసత్వాన్ని ముజికా మనకి వదలి వెళ్ళాడు. అతడి నిరాడంబరత, ప్రజలతో మమేకం కావడం, అవినీతికి అతీతంగా ఉండడం, న్యాయానికి అచంచలంగా కట్టుబడి వ్యవహరించడం ఎంతో గౌరవాన్ని తెచ్చిపెట్టాయి. మెక్సికో అధ్యక్షుడు క్లాడియా షీన్‌బామ్ "ముజికా లాటిన్ అమెరికాకు, యావత్ ప్రపంచానికి కూడా ఒక గొప్ప ఉదాహరణ" అన్నారు. చిలీ అధ్యక్షుడు గేబ్రియల్ బోరిక్ "ఇప్పటికన్నా ఇంకా మెరుగుగా చేయవచ్చునన్న తీరని దాహాన్ని మాకు మీరు మిగిల్చి వెళ్ళారు. గుండె కొట్టుకుంటున్నంత వరకూ, ప్రపంచంలో అన్యాయం ఉన్నంత వరకూ పోరాటం చేయడం కన్నా గొప్ప పని ఇంకొకటి లేదని మీరు చాటి చెప్పారు" అన్నారు. నేటి లాటిన్ అమెరికా పరిస్థితి: లాటిన్ అమెరికా నేడు అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. "ఇప్పటికి చేసినదానికన్నా ఇంకా మెరుగ్గా చేయువచ్చు"నని ముజికా చెప్పినదాన్ని ఆచరించడం పెద్ద సవాలుగా మారింది. గేబ్రియల్ బోరిక్ ప్రభుత్వం చిలీలో చాలా ఎక్కువ అంచనాలతో గెలుపొందింది. కాని ఇప్పుడా ప్రభుత్వం సంక్షోభంలో ఉంది. ప్రజా తీర్పుకు అనుగుణంగా బోరిక్ వ్యవహరించడం లేదని ఎక్కువ మంది భావిస్తున్నారు. రాజ్యాంగ సభ ఒక అభ్యుదయకర రాజ్యాంగాన్ని తయారుచేసింది. కాని దానిని జాతీయ రెఫరెండంలో ప్రజలు తిరస్కరించారు. రెండవ మారు తయారెచితున్న ముసాయిదా రాజ్యాంగం పట్ల ప్రజలకు ఏమంత విశ్వాసం కలగడం లేదు. బొలీవియా లోని మూవ్‌మెంట్ ఫర్ సోషలిజం (ఎం.ఎఫ్.ఎస్) లో చీలికలు ఏర్పడ్డాయి. మాజీ దేశాధ్యక్షుడు ఇవో మొరేల్స్‌ను ప్రస్తుత అధ్యక్షుడు లూయిస్ ఆర్సె పక్కనబెట్టాడు. ఆగస్టులో అధ్యక్ష స్థానానికి ఎన్నికలు జరగబోతున్నాయి. ఎం.ఎఫ్.ఎస్ తన అభ్యర్థిగా ఎడ్వర్డో దెల్ కాస్టిలో ను నిలబెట్టింది. మొరేల్స్ దీనిని సవాలు చేసన్తా నామినేషన్ వేయడానికి తయారౌతున్నాడు, కాని రాజ్యాంగం రెండు సార్లు కన్నా ఎక్కువగా అధ్యక్ష పదవిని చేపట్టకూడదని నిబంధన విధించింది. ఐనా మొరేల్స్ దీనిని కూడా ధిక్కరిస్తూ స్థానిక ఆదివాసీలను పెద్దఎత్తున సమీకరించి దేశ రాజధానిలో ప్రదర్శన నిర్వహించాడు. దీనిని పోలీసులు అడ్డుకున్నారు. బాష్పవాయువు సైతం ప్రయోగించారు. బొలీవియాలోని వామపక్ష శక్తులు ఇలా చీలిపోవడం తీవ్ర నష్టానికి దారి తీయవచ్చు. ఈక్వెడార్‌లో ఏప్రిల్ 14న జరిగిన ఎన్నికలలో సిటిజెన్ రివల్యూషన్ అభ్యర్థి లూయిసా గొంజాలెజ్ గెలుపు ఖాయమని అందరూ భావించారు. ఎగ్జిట్ పోల్స్ కూడా ఆమెదే గెలుపు అని ప్రకటించాయి. కాని అధికార వ్యవస్థలన్నింటినీ దుర్వినియోగం చేసి మితవాద అభ్యర్థి డేనియల్ నోబోవా గెలిచినట్టు ప్రకటించారు. అక్కడ వామపక్ష శక్తులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారు. బ్రెజిల్‌లో మితవాద శక్తులు పుంజుకుంటున్నాయి. పచ్చి మితవాది అయిన జైర్ బోల్సనారో ఇప్పటికే ఒకసారి అధ్యక్ష పదవిని నిర్వహించాడు.

అక్కడి రాజకీయ పరిస్థితుల్ని బలంగా ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నాడు. అర్జెంటినాలో మరో మితవాది అయిన జేవియర్ మిలేయీ నాయకత్వంలో ప్రభుత్వం నడుస్తోంది. ముజికా కాలంలో లాటిన్ అమెరికాలో పలు దేశాల్లో వామపక్ష శక్తుల నాయకత్వంలో ప్రభుత్వాలు నడిచేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఐతే, అంతా అయిపోయిందనుకోడానికి లేదు. కొలంబియా చరిత్రలో మొట్టమొదటిసారి ఒక వామపక్ష అధ్యక్షుడు ఎన్నికయ్యాడు. మెక్సికోలో, హొండురస్ లో కూడా వామపక్షవాదులే దేశాధ్యక్షులుగా ఉన్నారు. వీరుగాక వెనిజులాలో మదురో మళ్ళీ ఘన విజయం సాధించాడు. తక్కిన దేశాల్లో సిసలైన వామపక్ష శక్తులు పట్టుదలగా ప్రజల్ని సమీకరించి పోరాడుతున్నాయి. అర్జెంటినా లోని శ్రామికవర్గం సాగిస్తున్న పోరాటం ప్రశంసనీయం. ఈ మొత్తం అల్లకల్లోల పరిస్థితిలో కూడా క్యూబా ఒక ఆశాకిరణంలా నిలిచి వుంది. ఎన్ని తీవ్ర సవాళ్ళు ఉన్నా, ట్రంప్ ప్రభుత్వం పగబట్టినట్టు వ్యవహరిస్తున్నా, విద్యుత్తు, ఇంధనం, ఆహారం, ఔషధాలు వంటి నిత్యావసరాల సరఫరా సైతం చాలా చిక్కుల్లో పడ్డా, క్యూబా మాత్రం సోషలిజానికే కట్టుబడి వ్యవహరిస్తోంది. క్యూబన్ కమ్యూనిస్ట్ పార్టీ, క్యూబన్ ప్రభుత్వం ప్రజల్ని అంటిపెట్టుకునే వుంటూ సమిష్టిగా ప్రతికూలతలను ఎదుర్కొంటోంది. ఇన్ని కష్టాల నడుమ కూడా క్యూబా తన అంతర్జాతీయతను ప్రదర్శిస్తూ తన వైద్య సేవలను ఇతర దేశాలకు అందిస్తోంది.

క్యూబాకు, పోరాడుతున్న లాటిన్ అమెరికా వామపక్ష శక్తులకు విజయం చేకూరాలని ఆశిస్తూ మన సంఘీభావాన్ని తెలుపుదాం.

# కరోనా వేళ చేతుల శుభ్రత ఇలా



దేశంలో కరోనా వ్యాప్తి వార్తల నేపథ్యంలో మరోసారి చేతుల పరిశుభ్రతపై అవగాహన కావాలి. సాధారణంగా చేతులు శుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఎన్నో ఇన్ఫెక్షన్లు, రోగాలు వ్యాప్తి చెందకుండా నివారించవచ్చు. అయితే పరిశుభ్రంగా ఉంచుకోవడం అంటే పదే పదే కడుక్కోవడమా, గ్లవ్స్ లాంటివి తొడుక్కోవడమా అనే అపోహలు చాలామందిలో ఉంటాయి.

ఎక్కువసేపు గ్లవ్స్ తొడుక్కోవడం వల్ల సురక్షితంగా ఉంటామని చాలామంది అనుకుంటారు. నిజానికి గ్లవ్స్ తొడుక్కొని వస్తువులు ఇతరులకు ఇవ్వడం వల్ల ఒకరి నుంచి మరొకరికి ఇన్ఫెక్షన్ల ముప్పు ఎక్కువ. వండుతున్నప్పుడు, ఏవైనా వస్తువులు పట్టుకొన్నప్పుడు గ్లవ్స్ వాడుతుంటారు. అయితే, గ్లవ్స్ విడిచిపెట్టిన తర్వాత కూడా చేతులు శుభ్రం చేసుకోవాల్సిందే. గ్లవ్స్‌లో కూడా దుమ్ము, బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంది. ఇవి ఇతరులకు వ్యాపించవచ్చు. కాబట్టి, గ్లవ్స్ ధరించడం కంటే సబ్బుతో చేతులు కడుక్కోవడం మంచిది.

వేడినీళ్లు- చల్లనీళ్లు : హ్యాండ్ వాష్ పనితీరును నీటి ఉష్ణోగ్రత ఏమాత్రం మార్చదు. సూక్ష్మక్రిములు సబ్బు ప్రభావంతోనే చనిపోతాయి. నీళ్లువేడివైనా, చల్లటివైనా సబ్బు వదిలిపోవడానికే కాని, క్రిములు పోవడానికి కాదని అని గుర్తుంచుకోవాలి. చేతులు కడుక్కునే విషయంలో చల్లటి నీళ్ల కంటే వేడి నీళ్లు ప్రయోజనకరమని శాస్త్రీయమైన ఆధారాలైతే లేవు.

శానిటైజేషన్-హ్యాండ్ వాష్ : హ్యాండ్ వాష్ (సబ్బు) స్థానాన్ని శానిటైజర్ భర్తీ చేయదు. సబ్బుతో చేతులు కడుక్కోవడంతో వచ్చే ఫలితం శానిటైజర్ ద్వారా రాదు. అన్ని సూక్ష్మక్రిములతో పోరాటానికి సబ్బుతో చేతులు కడుక్కోవడం సమర్థంగా పనిచేస్తుంది. శానిటైజ్ చేసుకోవడం దీనికి ప్రత్యామ్నాయం కాదు. కాబట్టి, చేతులను సబ్బుతో కనీసం 20 సెకండ్లు కడుక్కోవాలి. ఇలా చేస్తే బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మక్రిముల నుంచి తగిన రక్షణ లభిస్తుంది.

సరైన పద్ధతి : చేతులను సరైన పద్ధతిలోనే కడుక్కోవాలి. అరచేతులు, వెనకభాగం, వేళ్ల మధ్య, బొటనవేలు, గోళ్ల భాగం, మణికట్టు ఇలా అన్ని భాగాలను సబ్బుతో కనీసం 20 సెకండ్లు కడుక్కోవాలి. ఆ తర్వాత శుభ్రమైన తువాలుతో తుడుచుకోవాలి.

వాష్‌రూం తర్వాత వంటకు ముందు : వాష్‌రూంకు వెళ్లివచ్చిన తర్వాత, వంటకు ముందు చేతులు కడుక్కోవాలని సాధారణంగా అనుకుంటారు. అయితే ఇది పరిసరాల్లో మనం ముట్టుకునే వస్తువులను బట్టి ఆధారపడి ఉంటుంది. రైళ్లు, బస్సులు, బాగా జనం ఉన్న ప్రదేశాలు, పెంపుడు జంతువులను తాకినప్పుడు, తలుపు హ్యాండిల్స్, ఫర్నిచర్, స్విచ్చులు, లిఫ్ట్ బటన్లు ఇలా ఎక్కువమంది వాడే వస్తువులను పట్టుకొన్నప్పుడు, ముఖం, కండ్లు, ముక్కు తాకిన సందర్భాల్లో, గ్లవ్స్ ధరించడానికి ముందు ఆ తర్వాత కూడా చేతులు శుభ్రంగా కడుక్కోవాల్సిందే!

## నాణ్యమైన విత్తనాల పంపిణీ..



తాండూర్ : పంటల సాగులో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున కొత్తపల్లి రైతు వేదిక సదస్సులో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ విత్తనాలు గ్రామీణ విత్తన సమృద్ధి కోసం తయారు చేయబడినవని ఈ విత్తనాల ద్వారా వచ్చిన దిగుబడిని తోటి రైతాంగంతో విత్తనాలు పంచుకోవాలని నాయకులు ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత శాఖ అధికారులకు తెలియజేయాలని లేదా అందుబాటులో ఉన్న వ్యవసాయ సిబ్బందిని కలిసి సమస్యను వివరించాలని తెలిపారు రైతులు వ్యవసాయ శాఖ వారు చెప్పే సూచనలు పాటించాలని ఎట్టి పరిస్థితుల్లో నకిరే విత్తనాలపై దృష్టి పెట్టకూడదని లైసెన్సు కలిగిన క్రీడల వద్ద విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి సుష్మ స్థానిక ప్రజాప్రతినిధులు సూరం రవీందర్రెడ్డి సాలిగామా బాణయ్య, సిరంగి శంకర్, శంకర్ ధనలక్ష్మి ,వసుదా,రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

**పేదవారి సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనునిత్యం కృషి చేస్**

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు**





మెట్ పల్లి జూన్ 3: మెట్ పల్లి మండలం బండలింగాపూర్ మరియు జగ్గాసాగర్ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ మెంబర్లతో కలిసి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సాకారం చేయడం కోసమే ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ చేస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో అధికారంలో ఉండి కనీసం గ్రామానికి 10 ఇండ్లను కూడా మంజూరు చేయలేక పోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే సుమారు ఒక గ్రామానికి జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. జగ్గాసాగర్ కు 50 ఇండ్లు, బండలింగాపూర్ కి 50 ఇండ్లు మంజూరు అయినవారికి ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. అలాగే పేదవారు కూడా సన్న బియ్యం తో కడుపునిండా తినాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మాజీ ZPTC ఆకుల లింగారెడ్డి, నాయకులు జంగిటి రాజేందర్, జంగస్వామి, మారు ప్రతాప్, మాకల తుకారాం, దేవస్థానం చైర్మన్ రామాంజరెడ్డి, పిడుగు తిరుపతి, కోరం నవీన్, రవి, పుప్పాల గంగాధర్, లింగారెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ గ్రామ సభలను భూ సమస్యలు ఉన్న రైతులు, ప్రజలు వినియోగించు కోవాలి

**జిల్లాలో (2) రెవెన్యూ డివిజన్లు, (18) మండలాలు, (288) రెవెన్యూ గ్రామాలు**

**జిల్లాలో నేటి నుండి ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు**

**భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి రెవెన్యూ చట్టంలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్, ప్రతినిధి (జూన్ 3) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన నూతన భూ భారతి రెవెన్యూ చట్టం - 2025 రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం కోసం ఈ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేయనైనదనీ జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టులో భాగంగా దంతాలపల్లి మండలంలో ఇప్పటికే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని అన్నారు. రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి ఉదయం 9 నుండి 4 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఇప్పటికే స్థానిక తహసీల్దారులు పూర్తి స్థాయిలో సంబంధిత రెవెన్యూ గ్రామాలలో ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య పరచామని, సమాచారం అందించడం జరిగిందన్నారు. మంగళవారం ఆయన మహబూబాబాద్ మండలం సింగారం, నెల్లికుదురు మండలం, వావిలాల రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న సదస్సులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం రెవెన్యూ గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని దరఖాస్తు దారులకు ముందస్తు ఫారాలను ఇవ్వాలని వారి యొక్క దరఖాస్తులను పరిశీలించి స్వీకరించాలన్నారు. సదస్సులలో ప్రత్యేక హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేయాలన్నారు, వాటి ద్వారా దరఖాస్తు దారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులను పూరించుటకు సహకరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ రోజు వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) కె. వీరబ్రహ్మాచారి, కురవి మండలం తిరుమలపురం, మొగిలిచర్ల, రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న సదస్సులను పరిశీలించారు. ప్రజలకు అనువైన ప్రదేశాలు గ్రామపంచాయతీ, రైతు వేదికలు, తదితర ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలతో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సదస్సులు నిర్వహిస్తూ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు.

# అక్రమ వలసదారులు వెనక్కి

**- బంగ్లాదేశ్‌కు రెండువేల మందికి పైగా తరలింపు**

**- ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రారంభమైన ప్రభుత్వ చర్యలు**



న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైనప్పటి నుంచి దేశవ్యాప్తంగా తనిఖీ చేసిన తర్వాత రెండు వేల మందికి పైగా అక్రమ బంగ్లాదేశ్ వలసదారులను భారత అధికారులు వెనక్కి పంపించారు. ప్రభుత్వ వర్గాలు ఈ విషయాన్ని చెప్పాయి. త్రిపుర, మేఘాలయ, అసోంలోని బంగ్లాదేశ్ సరిహద్దులో ప్రభుత్వ చర్యలు జరుగుతున్నట్టు వెల్లడించాయి. ఇలా వెనక్కి పంపివేయబడినవారిలో గుజరాత్ నుంచే దాదాపు సగం మంది ఉన్నారని వివరించాయి. ఢిల్లీ, హర్యానాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో వలసదారులను వెనక్కి పంపారు. మిగిలినవారిని అసోం, మహారాష్ట్ర, రాజస్తాన్‌ల నుంచి తరలించినట్టు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. "ఇది కొనసాగుతున్న ప్రక్రియ. గణనీయమైన ఆర్థిక కార్యకలాపాలు కలిగిన నగరాలు ఉన్న అన్ని రాష్ట్రాలు.. వారి పత్రాలను ధృవీకరించిన తర్వాత అలాంటి అక్రమ వలసదారులను పట్టుకుంటున్నాయి. ఏప్రిల్‌లో పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఈ దిశలో దృష్టిసారించిన ప్రయత్నం ప్రారంభమైంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఇది వేగం పుంజుకున్నది. అక్రమ వలసదారులను ఎక్కువ సంఖ్యలో వెనక్కి పంపిన విషయంలో గుజరాత్ మొదటి స్థానంలో ఉన్నది. తర్వాత ఢిల్లీ, హర్యానాలు ఉన్నాయి. రాష్ట్రాలు కూడా సహకరిస్తున్నాయి" అని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. అక్రమ వలసదారులని ఆరోపిస్తూ వివిధ ప్రాంతాల నుంచి ఐఏఎఫ్ విమానాలలో సరిహద్దులకు తరలించి, సరిహద్దు వెంబడి తాత్కాలిక శిబిరాల్లో ఉంచటానికి బీఎస్ఎఫ్‌కు అప్పగిస్తున్నట్టు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. అవసరమైతే వారికి ఆహారం, కొంత బంగ్లాదేశ్ కరెన్సీని అందిస్తారు. కొన్ని గంటల నిర్బంధం తర్వాత వారి దేశంలోకి తిరిగి పంపించబడతారని అధికారిక వర్గాలు వివరించాయి.



# ఆహార హక్కుపై దాడి

'పేద ప్రజలకు 'అన్న' వరం' ఒకప్పుడు రాష్ట్ర ప్రజలను ఒక ఊపు ఊపిన నినాదం ఇది! అర్థాకలి బతుకులే జీవితంగా మారిన నిరుపేదలను చూసి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్‌టి రామారావు ఇచ్చిన నినాదమది! అప్పటికే రాష్ట్రంలో వామపక్షాలు ధరల తగ్గింపుకోసం ఎన్నో పోరాటాలు చేసిఉన్నాయి. కొన్ని చోట్ల తక్కువ ధరలకే బియ్యాన్ని విక్రయించి ఆచరణలో చూపించాయి. ఈ నేపథ్యంలో ఎన్‌టిఆర్ ఇచ్చిన నినాదం ప్రజలను ఆకట్టుకుంది. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని మొట్టమొదటిసారిగా గద్దెనెక్కించడానికి కారణమైంది. ఎన్‌టిఆర్ ఆశయాలను కొనసాగిస్తామంటూ మహానాడు సాక్షిగా కొద్దిరోజుల క్రితమే ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, అంతలోనే ఆయనకు అత్యంత ప్రీతిపాత్రమైన బియ్యం పథకానికి గండికొట్టేలా మాట్లాడటం విస్మయం కలిగిస్తోంది. రేషన్ సరుకులు వద్దనుకునే వారికి, నగదును ఇస్తామంటూ తాజాగా ఆయన చేసిన ప్రకటన ప్రజల ఆహారహక్కుపై దాడి చేయడమే! పౌర సరఫరాల వ్యవస్థను క్రమేణా రద్దు కుట్ర కూడా దీనిలో దాగి ఉందన్న అభిప్రాయాన్ని పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా ప్రపంచబ్యాంకు షరతుల్లోనూ, నీతి ఆయోగ్ సూచనల్లోనూ ఈ ప్రతిపాదన ఉంది. నరేంద్రమోడీ నేతృత్వంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ దిశలో మరింతగా ప్రయత్నాలు ముమ్మరమైనాయి. ప్రపంచబ్యాంకు విధానాలను అమలు చేయడంలో ముందు ఉండే చంద్రబాబు తాజాగా ఎన్‌డిఎలో కూడా భాగస్వామి కావడంతో తనదైన శైలిలో ముందుకు తీసుకువచ్చారు. భారతదేశంలో పౌరసరఫరా వ్యవస్థకు (పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్-పిడిఎస్)కు సుదీర్ఘ చరిత్ర ఉంది. 1942లో బెంగాల్ క్షామంతో లక్షలాది మంది ప్రజలు ఆకలితో మరణించడంతో, అత్యవసరంగా అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రారంభించింది. రెండవ ప్రపంచ యుద్ధంలో దేశ వ్యాప్తంగా ఆహార సరఫరా వ్యవస్థ దెబ్బతినడం, నిత్యావసర వస్తువుల ధరలు అనూహ్యంగా పెరగడం కూడా ఈ వ్యవస్థను ప్రారంభించడానికి కారణాలు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా ఈ వ్యవస్థ కొనసాగింది. 1997లో పేదలను గుర్తించి, రేషన్ కార్డులు మంజూరు చేసే విధానం ప్రారంభమైంది. 2013లో కేంద్ర ప్రభుత్వం నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ (ఎన్ఎఫ్ఎస్ఎ)ను రూపొందించింది. 75శాతం గ్రామీణ ప్రజలకు, 50 శాతం పట్టణ ప్రజలకు తక్కువ ధరలకే రేషన్ అందించడం దీని లక్ష్యం. మరోవైపు రాజ్యాంగంలో పేర్కొన్న జీవించే హక్కు (ఆర్టికల్ -21)లో ఆహార హక్కు కూడా భాగమే అన్న భావన దేశ వ్యాప్తంగా అభ్యుదయ శక్తుల్లో వ్యక్తమైంది. 2001లో దాఖలైన ఒక కేసులో 'ఆహార హక్కు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో భాగమే' అని స్పష్టం చేసింది. ప్రజలకు సరైన ఆహారం అందకపోతే దానికి ప్రభుత్వం బాధ్యత వహించాల్సిందేనని నిర్దేశించింది. 127 ప్రపంచ దేశాలలో మనదేశం ఆకలిసూచికలో 105వ స్థానంలో ఉంది. ఇలాంటి స్థితిలో పౌరసరఫరాల వ్యవస్థను మరింత విస్తృతపరచాలి.

దేశంలో సరళీకరణ ఆర్థిక విధానాలు ప్రారంభమైన తరువాత ప్రజల హక్కులపై పెద్ద ఎత్తున దాడి జరుగుతున్న విషయం తెలిసిందే. దానిలో భాగంగానే ప్రపంచబ్యాంకు నగదు బదిలీ అంశాన్ని తెరపైకి వచ్చింది. ఆ విధానాలకు వంతపాడే పాలకవర్గాలు రాజ్యాంగ నిర్దేశాలను, సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ అమలుకు పూనుకుంటున్నారు. దానికోసం రకరకాల సాకులు చెబుతున్నారు. రేషన్ బియ్యం సరఫరా అవినీతి ఊబిలో కూరుకుపోయిందంటూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వాదన అటువంటిదే. అవినీతి ఉంటే దానిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఆ పని చేయకుండా ఇంట్లో ఎలుకలున్నాయని చెబుతూ ఇంటిని తగలబెట్టడానికి సిద్ధపడటం ఎంత వరకు సబబు? పైగా పెరిగే ధరలకు తగ్గట్టుగా ప్రజలకు నగదు అందడం ప్రశ్నార్థకమే. ఇప్పటికే ఈ పద్ధతిలో అమలవుతున్న గ్యాస్ సబ్సిడీ పథకమే దీనికి ఉదాహరణ. దీంతో ప్రజలపై ధరాభారం మరింత పెరుగుతుంది. చివరకు ఆహారభద్రతకు ముప్పుగా మారే ప్రమాదం ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే రేషన్ షాపుల ద్వారా ప్రజలకు ఇచ్చే బియ్యం నాణ్యత పెంచి సన్నబియ్యం ఇవ్వాలి. నాణ్యమైన బియ్యం తక్కువ ధరకు అందితే ఎవరైనా ఎక్కువ ధర పెట్టి ఎందుకు కొంటారు? అప్పుడు అవినీతి, అక్రమ రవాణా కూడా ఆగిపోతుంది. అలాగే పౌరసరఫరా వ్యవస్థపై శ్వేతపత్రం ప్రకటించి, ఆ శాఖలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించాలి.

# పార్టీల్లో రెబల్స్ బెడద...

హైదరాబాద్, జూన్ 3: తెలంగాణలో రెబల్స్ పార్టీలకు తలనొప్పిగా మారాయి.ఒకటి ప్రాంతీయ పార్టీ. ఇంకో రెండు జాతీయ పార్టీలు. ఆ మూడు పార్టీల్లో ఆ ముగ్గురు సీనియర్ లీడర్లు. జీవన్‌రెడ్డి ఫక్తు కాంగ్రెస్ వాది. కవిత బీఆర్ఎస్‌లో, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశారు. ఇక రాజాసింగ్ కట్టర్ హిందూ. బీజేపీ కోర్ ఐడియాలజీకి దగ్గరగా మాట్లాడుతుంటారు. అయితే ఈ ముగ్గురు నేతలు ఇప్పుడు సొంత పార్టీల అ?రగనేతలే టార్గెట్‌గా బాణాలు వదలుతున్నారు. ఇందులో ఒక్కొక్కరిది ఒక్కో పరిస్థితి.ప్రస్తుతం తెలంగాణలో ప్రైమ్ టైమ్ డిబేట్గా ఉంటున్న టాపిక్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యవహారం. ఇంతకాలం పార్టీలో ప్రతి ఒక్కరూ అత్యంత క్రమశిక్షణతో వ్యవహరించిన ఆమె..ఇప్పుడు ఏకంగా అన్న కేటీఆర్ టార్గెట్ విమర్శలు సంధిస్తున్నారు. ఆమె రాసిన లెటర్, ఆపై సంచలన కామెంట్స్, తర్వాత ఆఫ్ ది రికార్డులో చేసిన కామెంట్స్‌తో బీఆర్ఎస్‌లో ప్రకంపనలకు తెరలేపింది.కవిత స్టేట్‌మెంట్స్ ప్రత్యర్థి పార్టీలకు అస్త్రంగా మారడంతో కారు పార్టీ లీడర్లకు మింగుడు పడడం లేదు. బీజేపీ బీఆర్ఎస్ విలీనం.. కేసీఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయంటూ చేస్తున్న కామెంట్స్ సొంత పార్టీ నేతలను ఇరుకున పెడుతున్నాయి. పోనీ కవితపై చర్యలు తీసుకుందామంటే.. పరిస్థితి ఎలా ఉంటుందో అంతు చిక్కడం లేదట. ఇలా బీఆర్ఎస్ పార్టీకి కొరకరాని కొయ్యలా తయారయ్యారు ఎమ్మెల్సీ కవిత.క్రమశిక్షణకు మారు పేరుగా ఉండే కాషాయ పార్టీలో కూడా కల్లోలం మొదలైంది. గత కొంతకాలంగా బీజేపీలో నివురుగప్పిన నిప్పులా ఉన్న.. ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యవహారం భగ్గుమంటుంది. రాజాసింగ్ ఎక్కుపెడుతున్న మిసైల్స్‌తో..సొంత పార్టీ లీడర్లు గందరగోళంలో ఉన్నారట. రాజాసింగ్ సంధిస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారట. గతంలో సొంత పార్టీ రాష్ట్ర ముఖ్య నేతలను పాత ఇనుప సామానుతో పోల్చి చర్చకు తెరలేపారు రాజాసింగ్.లేటెస్ట్‌గా ఎమ్మెల్సీ కవిత వాఖ్యలను కోట్ చేస్తూ..తమ పార్టీ నేతలకు మరింత ఇరుకున పెడుతున్నారు. పార్టీలో దొంగలున్నారని..మంచి ప్యాకేజీ ఇస్తే ఎవరితోనైనా పొత్తు పెట్టుకుంటారంటూ రాజాసింగ్ చేసిన కామెంట్స్ కమలం పార్టీలో హాట్ టాపిక్‌గా మారాయి. రాజాసింగ్ వ్యాఖ్యలపై స్పందించేందుకు ఏ ఒక్క నేత ముందుకు రావడం లేదు. క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే బీజేపీలో..రాజాసింగ్ ఎక్కుపెడుతున్న బాణాలకు సమాధానం ఇచ్చుకోలేకపోతున్నారు. బీజేపీ నాయకత్వం సైలెంట్‌గా ఉంటున్న.. రాజాసింగ్ మాత్రం రోజుకో మిస్సైల్‌ను పేల్చుతున్నారు. ఒకవేళ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై చర్యలు తీసుకుంటే ఏం జరుగుతుందోనన్న ఆందోళన ఆ పార్టీ నేతల్లో ఉందట. అందుకే ఏ ఒక్క నేత కిమ్మనడం లేదట.కాంగ్రెస్ పార్టీలో కూడా ఓ సీనియర్ లీడర్ అసంతృప్తి గళం రాష్ట్ర నేతలకు హెడెక్‌గా మారిందట. హస్తం పార్టీలో సీనియర్ లీడర్‌గా పేరున్న మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యవహారం కొన్నాళ్లుగా హాట్ టాపిక్ ఉంటోంది. జగిత్యాలలో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే సంజయ్ కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి జీవన్ రెడ్డి వ్యవహారం పార్టీకి తలనొప్పి గా మారిందట. పార్టీ ఫిరాయింపులతో మొదలుకొని..ఈ మధ్య జగిత్యాల జిల్లా పర్యటనకు వెళ్లిన పలువురు మంత్రులు ఎదుటే తన వాయిస్ వినిపిస్తూ జీవన్‌రెడ్డి చేసిన కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి.మంత్రి పొంగులేటి జగిత్యాలకు వచ్చిన సందర్భంగా మీరే రాజ్యం ఏలుకొండంటూ జీవన్ రెడ్డి చేసిన కామెంట్స్ కాక పుట్టించాయి. అంతకు ముందు జానారెడ్డి, రేవంత్ రెడ్డిలకన్నా తానే సీనియర్ అని? పార్టీ ఫిరాయింపులు సరికాదంటూ ఆయన వదిలిన బాణాలు ఎవరెవరికో తగిలాయి. ఇలా జీవన్ రెడ్డి వ్యవహారం హస్తం పార్టీని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నా? ఎలాంటి చర్యలు తీసుకోలేని పరిస్థితి. ఇలా ఆ ముగ్గురు నేతల తీరు..ఆ మూడు రాజకీయ పార్టీలను ఉక్కపోతకు గురిచేస్తుంది. ఈ ముగ్గురు విషయంలో మూడు పార్టీలకు ఏం చేద్దామన్నా ముందు నుయ్యి.. వెనక గొయ్యిలా మారిందట. చూడాలి మరి.. వీరి అసంతృప్తి గళానికి ఆయా పార్టీల అగ్రనేతలు ఎలాంటి ముగింపు ఇస్తారో.

రాజాసింగ్ ఆరోపణలు: తెలంగాణ బీజేపీలో మరోసారి అంతర్గత విభేదాలు తెరపైకి వచ్చాయి. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన తాజా వ్యాఖ్యలు పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. తనకు వ్యతిరేకంగా కరీంనగర్ నుంచి యుద్ధం మొదలైందంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఇది ప్రత్యక్షంగా చెప్పకపోయినా, పరోక్షంగా బీజేపీ నాయకుడు బండి సంజయ్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ఇప్పటికే గతంలో కిషన్ రెడ్డి, రాజాసింగ్ మధ్య బండి సంధి కుదిర్చిన విషయం తెలిసిందే. తాజాగా రాజాసింగ్ తిరిగి సంజయ్‌పైనే వ్యాఖ్యలు చేయడంతో, కమలదళంలో అంతర్గత కలహాలు మరింత తీవ్రరూపం దాల్చినట్లు కనపడుతోంది.ఇదిలా ఉంటే, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేయాలన్న ప్రతిపాదన జైలులో ఉన్న సమయంలోనే తన వద్దకు వచ్చిందని ఆమె వెల్లడించారు. తాను పార్టీకి వీడ్కోలు చెప్పేలా కుట్ర జరుగుతోందని ఆరోపించారు. దీనికి కొనసాగింపుగా, తాను కేసీఆర్‌ను మాత్రమే నాయకుడిగా చూస్తానని, ఇతరుల నాయకత్వాన్ని తాను అంగీకరించనని వ్యాఖ్యానించారు.ఈ వ్యాఖ్యలపై స్పందించిన రాజాసింగ్, కవిత చేసినఆరోపణల్లో నిజమెంత ఉందని అన్నారు. పెద్ద మొత్తంలో ప్యాకేజీ వస్తే తమ నేతలు ఇప్పటికే బీఆర్ఎస్‌తో కలిసిపోతారని విమర్శించారు. ప్రతి ఎన్నికల సమయంలోనూ తమ నేతలు ఇతర పార్టీలతో సంబంధాలు పెట్టుకుని బీజేపీకి నష్టం తెచ్చారని ఆరోపించారు.

## పాలకుర్తి మండలం లో నాణ్యమైన విత్తనాలు పంపిణీ



కమాన్ పూర్ జూన్ 3: పాలకుర్తి మండలంలో మంగళవారం గ్రామ గ్రామానికి నాణ్యమైన విత్తనం పంపిణీ అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాలకుర్తి గ్రామంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ నాణ్యమైన విత్తన కిట్లపై శాస్త్రవేత్త ఈ రాజనీకాంత్ రైతులకు అవగాహన కల్పించడంతోపాటు ఎంపిక చేసిన ప్రతి గ్రామంలో నుండి ముగ్గురు అభ్యుదయ రైతులకు ఉచిత విత్తన చెట్లు అందజేశారు. రైతులకు ఇద్దరేసి రైతులకు 10 కిలోల వరి విత్తనాల కిట్టు మూడు కిలోల పెసర విత్తనాలకు ఇట్లను అందజేశారు. అనంతరం శాశ్వత ఈ రజినీకాంత్ వరి రకాలను సాగు మెలకువలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ వ్యవసాయ విస్తారణ అధికారి బి శశిధర్ ఎం యోజన జయ సుష్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రతిష్ట పెంచిన అందాల పోటీలు

హైదరాబాద్, జూన్ 3, : దాదాపు నెల రోజుల పాటు జరిగిన మిస్ వరల్డ్ పోటీలు ముగిసాయి. రకరకాలఈవెంట్స్ లో భాగంగా ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు తెలంగాణ ప్రతిష్టను పెంచాయి. బిగ్ ఫోర్ బ్యూటీ కాంటెస్ట్ లలో ( మిస్ యూనివర్స్, మిస్ ఇంటర్నేషనల్, మిస్ ఎర్త్ , మిస్ వరల్డ్ )ఒకటైన మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఘనంగా ముగిశాయి. నెల రోజులపాటు ప్రపంచ సుందరీమణులంతా తెలంగాణలో సందడి చేశారు. ఈ పోటీలు కేవలం అందగత్తెల ఎంపిక మాత్రమే కాకుండా, తెలంగాణ సంస్కృతి, ప్రత్యేక ఆతిథ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసిందీ అందాల పండుగ. వివిధ సంస్కృతుల నుంచి వచ్చిన సుందరీమణుల సామాజిక సేవా కోణం ప్రదర్శితమైంది. మిస్ వరల్డ్ పోటీలకు భారత్ మూడోసారి ఆతిథ్యం ఇచ్చింది. 1996లో ఇండియన్ సిలీకాన్ వ్యాలీగా పేరుపొం దిన బెంగళూరు ఆతిథ్యం ఇవ్వగా, 2024లో మన దేశ ఆర్థిక రాజధా నిగా పేరొందిన ముంబయి వేదికైంది. గతేడాదే మన దేశ ఆతిథ్యం రుచి చూసిన మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ మరోసారి ఇండియాలోనే ఈ పోటీలను నిర్వహించాలని నిర్ణయించింది. ఈదఫా అందుకు సిటీ ఆఫ్ పెరల్స్ గా ప్రపంచంలో గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరాన్ని వేదికగా ఎంచుకుంది. మే 10, 2025న ప్రారంభమైన ఈ పోటీలు నెల రోజుల పాటు సాగాయి. ఈ అతి పెద్ద అందాల సుందరాంగుల పండుగలో 108 దేశాల అందగత్తెలు మిస్ వరల్డ్ కిరీటం కోసం పోటీ పడ్డారు.మిస్ వరల్డ్ 2025 వేడుకల్లో తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నెల రోజులపాటు సాగిన అందాల పండుగలో ప్రపంచ సుందరీమణులు తెలంగాణ పర్యాటక స్థలాలు, చారిత్రాత్మక ప్రాంతాలను సందర్శించి అక్కడి విశేషాలను తెలుసుకున్నారు. చార్మినార్, రామప్ప దేవాలయం, నాగార్జున సాగర్ లోని బుద్ధ వనం, యాదాద్రి దేవాలయం వంటి ప్రాంతాలను సందర్శించారు. చారిత్రాత్మక కట్టడాలను చూసి వారు అబ్బురపడ్డారు. అంతే కాకుండా నవ తెలంగాణకు నిదర్శనమైన తెలంగాణ పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, నూతన సచివాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ వంటి పర్యాటక ప్రాంతాలను, నిర్మాణాలను చూసి అచ్చెరువొందారు. అంతే కాకుండా తెలంగాణ స్థానిక కళలను వీక్షించారు. సంప్రదాయ వంటకాలను రుచి చూశారు. స్థానిక నృత్యాలను అనుసరిస్తూ వారు చిందులేశారు. దాకేవలం ర్యాంపులపై హొయలొలికిస్తూ నడవటమే కాదు సామాజిక బాధ్యతలో తాము అంటూ నిర్వహించే బ్యూటీ విత్ ఏ పర్పస్ కాంటెస్ట్ ఈ అందాల పోటీల్లో హైలెట్ గా చెప్పవచ్చు. ఇందులో పోటీ పడ్డ అందగత్తెలందరూ సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులను ఇక్కడ ప్రదర్శించారు. మన దేశం నుంచి పోటీ పడ్డ నందినీ గుప్తా ప్రాజెక్ట్ ఏక్తాను ప్రదర్శించారు. దివ్యాంగుల పట్ల అవగాహన, వారి పట్ల దయ,కరుణను పెంచే ప్రాజెక్టు ఇది. అయితే ఈ పోటీలో పైప్ లైన్ ఫర్ లైఫ్ లైన్ ప్రాజెక్టును ప్రదర్శించిన ఇండోనేషియా కాంటెస్ట్ మోనికా కెజియా సెంబరింగ్ , బ్యూటి విత్ ఏ పర్పస్ పోటీలో గెలుపొందారు. పేద ప్రజలు నివసించే ప్రాంతాల్లో స్వచ్ఛమైన నీరు, పారిశుద్ధ్య సదుపాయలను మెరుగుపర్చే ప్రాజెక్టు ఇది.మిస్ వరల్డ్ 2025లో మరో ప్రధాన ఆకర్షణ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన అందాల భామల స్పోర్ట్స్ ఛాలెంజ్ పోటీలు.ఈ ఛాలెంజ్‌లోప్రధానంగా మల్లఖంబ, యోగా, మార్షల్‌ఆర్ట్స్, వంటిభారతీయసంప్రదాయ పోటీలను నిర్వాహకు లు నిర్వహించారు. వీటితోపాటు స్కేటింగ్, జిమ్నాస్టిక్, షాట్ పుట్, బ్యాట్మింటన్, ఫుట్ బాల్ షూటౌట్స్, స్ప్రింట్, జుంబా సెషన్ వంటివి నిర్వహించారు. ఈ పోటీల్లో చిన్న పిల్లల్లా వీరంతా పాల్గొని కేరింతలు కొట్టారు. ఇందులో మిస్ ఎస్టోనియా ఎలిస్ రాండ్మా గోల్డ్ మెడల్ గెల్చుకున్నారుశిల్పకళావేదికగా ప్రపంచ సుందరీమణులంతా వారి కున్న టాలెంట్స్ ను ప్రదర్శించే పోటీలో ఉత్సాహంగా పాల్గొనడం ఈ ఈవెంట్లో మరో ముఖ్య ఆకర్షణ. వీరంతాసంగీతవాయిద్యాలువాయించడం, పాట లు పాడటం, వారి స్థానిక నృత్య రీతులను ప్రదర్శించడం వంటివి చేసి ఆకట్టుకున్నారు. అంతే కాకుండా కవిత్వం, ఉపన్యాస పోటీలు, ఏక పాత్రాభినయనం వంటి నైపుణ్యాలతో ఆకట్టుకున్నారు. చిన్న నాటికలు వేసి తమ నటనా సామర్థ్యాన్ని బయటపెట్టారు. ఇందులో మిస్ నైజిరీయ్ ఆడా ఓలువ్మి తన పాటలు, డాన్స్ లతో ఉర్రూతలూగించారు. ఇక తెలుగులో బాగా వైరల్ అయిన రాను ముంబయికి నే రాను అనే పాట పాడి, ఆఫ్రికన్- ఇండియన్ స్టైల్ లోఆ పాటకు డ్యాన్స్ చేసి వేసిన స్టెప్పులు సూపర్ డూపర్ గా ఆకట్టుకున్నాయివరల్డ్ -2025 ఫైనల్స్ పోటీల్లో మిస్ వరల్డ్ 2016 విజేత స్టెఫానీ డెల్వాలే, ఇండియన్ టీవీ ప్రజెంటర్ సచిన్ కుంభార్ తమ వాఖ్యానంతో అదరగొట్టారు. బాలీవుడ్ స్టార్స్ జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ చేసిన డ్యాన్సులు ఆహుతులను అలరించాయి. ఇషాన్ ఖట్టర్ ఆర్. ఆర్. ఆర్ సినిమాలోని నాటు నాటు సాంగ్ కు వేసిన స్టెప్పులు అక్కడికి ప్రపంచ సుందరీమ ణులు లేచి ఆడేలాచేశాయి.మిస్ వరల్డ్ జడ్జిప్యానెల్ లో మన భారతీయులే ఎక్కువ మంది ఉండటం విశేషంగా చెప్పాలి. ఇందులో సినీ యాక్టర్ సోనూ సూద్, రానా, నమ్రత శిరోద్కర్, మాజీ మిస్ ఇంగ్లాండ్ డా. కరీనా టర్రెల్, మిస్ వరల్డ్ ఛైర్ పర్సన్ జూలియా మెర్లీ, మిస్ వరల్డ్ 2017 మానుషి చిల్లర్, ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్, వ్యాపారవేత్త సుధారెడ్డి ఉన్నారు. ఈ వేడుకల్లోనే సోనూ సూద్ ప్రముఖ మానవతా వాదిగా ప్రత్యేక గౌరవాన్ని రానా చేతుల మీదుగా పొందారు.ఈ ఏడాది మిస్ వరల్డ్ క్రౌన్ అత్యంత విలువైంది. 1770 వజ్రాలతో 175.49 క్యారెట్ల మొత్తంలో, 18 క్యారెట్ వైట్ గోల్డ్ తో ఈ కిరీటం తయారు చేశారు. దీని విలువ మూడు కోట్లు. ప్రైజ్ మనీ 8.5 కోట్లు గా ప్రకటించారు. ఈ సంవత్సరం మిస్ వరల్డ్ క్రౌన్ అత్యంత విలువైనదిగా నిలిచింది.మిస్ వరల్డ్ 72 ఎడిషన్లలో గతంలో ఎన్నడూ లేనిది, తొలిసారి థాయ్‌లాండ్ ఈ కిరీటాన్ని దక్కించుకుంది. ఈ గ్రాండ్ ఫినాలేలో థాయ్‌లాండ్ అందగత్తె సుచాత చాయాంగ్రి శ్రీ విజేతగా నిలిచారు. ఫస్ట్ రన్నరప్ గా ఇథియోపియాకు చెందిన హాసెట్ డెరెజె ఫస్ట్ రన్నరప్ గా నిలిచారు. ఇలా ఇథియోపియా నుంచి పోటీ పడిన ఓ సుందరీమణికి ఫస్ట్ రన్నరప్ రావడం 72 ఎడిషన్లలో ఇదే తొలిసారి. ఈ మిస్ వరల్డ్ పోటీల్లో ఇదీ ఓ హైలెట్..

# కుబేరతో జీవిత సత్యాల్ని తెలుసుకున్నా!





'ఈ సినిమా కోసం తిరుపతి ఎండల్లో చెప్పులు లేకుండా, చిరిగిన బట్టలు ధరించి, బిచ్చగాడి పాత్రలో కనిపించడం మరచిపోలేని అనుభవం. అది నాకు ఎన్నో జీవిత సత్యాలను నేర్పించింది' అన్నారు అగ్ర హీరో ధనుష్. ఆయన నాగార్జునతో కలిసి నటించిన మల్టీస్టారర్ చిత్రం 'కుబేర' ఆడియో లాంచ్ ఈవెంట్ ఆదివారం చెన్నైలో జరిగింది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కిన ఈ చిత్రంలో రష్మిక మందన్న కథానాయికగా నటించింది. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మాతలు. ఈ నెల 20న విడుదల కానుంది. ఈ సందర్భంగా ధనుష్ మాట్లాడుతూ.. 'రాంజనా' షూటింగ్ సమయంలో కాశీలో చితుల మధ్య గడిపిన సమయంలో డబ్బు, విలాసాలు, ప్రాపంచిక సుఖాలు ఏవీ శాశ్వతం కాదని అర్థమైందని, స్వచ్ఛమైన మనసు ముఖ్యమనే అంశాన్ని 'కుబేర'లో చర్చించామని, శేఖర్ కమ్ముల వంటి సహృదయత కలిగిన వ్యక్తితో పనిచేయడం గొప్ప అనుభూతినిచ్చిందన్నారు. 'నేను ఆడయార్‌లో పుట్టి..ఇక్కడి కాలేజీలోనే ఇంజనీరింగ్ చదువుకున్నా. ఇక్కడే కెరీర్‌ను ఆరంభించాను. కొన్ని దశాబ్దాలుగా తమిళ ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమకు కృతజ్ఞతలు' అని నాగార్జున పేర్కొన్నారు. ఈ సినిమాలో ధనుష్, నాగార్జున ఇద్దరూ మెస్మరైజింగ్‌గా పర్‌ఫార్మ్ చేశారని, చక్కటి సోషల్ డ్రామాగా ఆకట్టుకుంటుందని దర్శకుడు శేఖర్ కమ్ముల తెలిపారు. భారీ స్థాయిలో సినిమాను రిలీజ్ చేయబోతున్నామని నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు చెప్పారు. తన కెరీర్‌లో 'కుబేర' ప్రత్యేకమైన చిత్రమని కథానాయిక రష్మిక మందన్న పేర్కొంది.

# 2 కె రన్ లో భైరవం సినిమా చిత్ర యూనిట్ సందడి



మచిలీపట్నం అర్బన్ (కృష్ణా) : మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్ సందర్భంగా మంగళవారం నిర్వహించిన 2 కె రన్ లో భైరవం సినిమా కథానాయకులు, మంచు మనోజ్, నారా రోహిత్, చిత్ర దర్శకుడు విజరు పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ. మచిలీపట్నం రావటం ఆనందం కలిగించింది అన్నారు. మచిలీపట్నం పోర్టు నిర్మిస్తున్న ముఖ్యమంత్రికి సెల్యూట్ చేశారు. భారత్ మాతాకీ జై అంటూ ప్రసంగాన్ని ముగించారు. నారా రోహిత్ మాట్లాడుతూ. రాష్ట్ర అభివృద్ధికి పర్యాటక శాఖ కీలకమని అన్నారు. మచిలీపట్నంకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర సంకల్పం గొప్పది అన్నారు. అనంతరం క్రీడా స్ఫూర్తి కాగడాను వెలిగించి బీచ్ ఫెస్టివల్ ప్రమోషన్ నిమిత్తం మచిలీపట్నం 2 కె రన్ లో సినీ హీరోల తో పాటు మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలశౌరి, కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. డాల్ఫిన్ వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు, సంగీతం నగరవాసులను ఆకట్టుకుంది. ప్రజలు సినీ హీరోలను తమ సెల్ ఫోన్లలో ఫోటోలు తీసుకోవడానికి పోటీపడ్డారు.


# మీ జర్నీలో నేను భాగమైనందుకు ఆనందంగా ఉంది



మెగాస్టార్ చిరంజీవి ఫ్యాన్ బేస్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో ఉన్న చాలా మంది టెక్నీషియన్స్ చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకొని ఇండస్ట్రీకి వచ్చిన వారే. చాలా మంది దర్శకులు కూడా ఆయన ప్రేరణతోనే వచ్చి ఇప్పుడు టాలీవుడ్ టాప్ డైరెక్టర్స్‌గా ఎదిగారు. అలాంటి వారిలో డైరెక్టర్ శేఖర్ కమ్ముల ఒకరు.కుటుంబ కథలను హృద్యంగా తెరకెక్కించి ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతుంటారు శేఖర్ కమ్ముల. ఈ టాలెంటడ్ దర్శకుడు ప్రస్తుతం ధనుష్ తో కలిసి కుబేర అనే సినిమా చేస్తున్నారు. ఈ సినిమా నుండి విడుదలైన పోస్టర్స్, సాంగ్స్, వీడియో గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే శేఖర్ కమ్ముల ఇండస్ట్రీకి వచ్చి 25 ఏళ్లు పూర్తైన సందర్భంగా మెగాస్టార్ చిరంజీవిని కలిసారు. ఆ సందర్భంగా కొన్ని స్పెషల్ మూమెంట్స్ షేర్ చేసుకున్నారు. కొన్ని జనరేషన్స్ ని ఇన్స్పైర్ చేసిన చిరంజీవి గారి దగ్గర 25 ఇయర్స్ యానివర్సరీ సెలబ్రేట్ చేసుకోవాలనుకున్నాను అని చెప్పి మెగాస్టార్ ని కలిసిన ఫోటోలను తన సోషల్ మీడియాలో షేర్ చేసారు శేఖర్ కమ్ముల. అయితే తాజాగా చిరంజీవి శేఖర్ కమ్ములకు స్పెషల్ పెన్ గిఫ్ట్ ఇచ్చి ఆయనతో కలిసి దిగిన ఫోటోలను తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. మై డియర్ శేఖర్.. మీలాంటి ఒక అభిమాని వుండటం నాకూ అంతే ఆనందకరం. మీ ప్రస్థానానికి స్ఫూర్తి ఇచ్చానని తెలిసి మరింత సంతోషించాను. మీ 25 ఏళ్ళ జర్నీలో ఆ విధంగా నేనూ ఒక భాగమైనందుకు గర్వంగా ఉంది. సున్నితమైన వినోదంతో పాటు, ఒక సోషల్ కామెంట్ ని జత చేసి ఆలోచనాత్మకంగా తీసే మీ సినిమాలంటే నాకు ఎంతో ఇష్టం. ఫిలిం మేకింగ్ లో మీ కంటూ ఒక ప్రత్యేక శైలిని క్రియేట్ చేసుకున్న మీరు ఇలాగే మరో 25 ఏళ్ళు మరెన్నో జనరంజకమైన సినిమాలు వ్రాస్తూ, తీస్తూ, మరెన్నో ఉన్నత శిఖరాల్ని అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, ఆశీర్వదిస్తున్నాను. ఒక మైల్ స్టోన్ ని చేరుకున్నందుకు అభినందనలు. ఇంకో 25 ఏళ్ళు కూడా ఇలాగే ముందుకువెళ్లాలి అని రాసుకొచ్చారు.





# కోహినూర్ కహానీ?




పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు - పార్ట్ 1' సినిమా ఈ నెల 12 నుంచి థియేటర్లలో సందడి చేయనున్న విషయం తెలిసిందే. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో కొంత భాగం పూర్తయిన ఈ సినిమాను, జ్యోతికృష్ణ పూర్తి చేశారు. ఇదిలావుంటే.. ఇదే వీరమల్లు కథ అంటూ సోషల్ మీడియాలో ఓ లైన్ హల్‌చల్ చేస్తున్నది. ఇందులో హరిహర వీరమల్లు అనే దొంగగా పవన్‌కల్యాణ్ కనిపిస్తారట. ఉన్నోడ్ని కొట్టి లేనోడికి పెట్టే రాబిన్‌హుడ్ తరహా పాత్ర అన్నమాట. 17వ శతాబ్దం నాటి మొఘల్ సామ్రాజ్య కాలంలో ఈ కథ నడుస్తుందట. గోల్కొండ తానీషా నుంచి మొదలైన కథ, మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు దగ్గర ముగుస్తుందట. కోహినూర్ వజ్రం ఈ కథకు కీలకమని సమాచారం. మొఘల్ రాజు ఆస్థానంలో ఉన్న ఆ వజ్రాన్ని దొంగిలించేందుకు హీరో చేసే ప్రయత్నమే ఈ సినిమా కథ అట. పవన్‌కల్యాణ్ నటిస్తున్న ఈ తొలి జానపద చిత్రంలో పంచమి అనే పాత్రలో నిధి అగర్వాల్ నటిస్తుండగా, ఔరంగజేబుగా బాబీడియోల్ కనిపిస్తారట. ఇక ఏయే పాత్రలు ఎవరు పోషిస్తారనేది తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

# అది నా వ్యక్తిగత విషయం



సినిమా ప్రమోషన్స్‌లో నయనతార పాల్గొనదు. ఈ విషయంపై ఆమె పలు విమర్శలను కూడా ఎదుర్కొన్నారు.. ఎదుర్కొంటున్నారు కూడా. అయితే.. రీసెంట్‌గా చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న 'మెగా 157'(వర్కింగ్ టైటిల్) మూవీకి మాత్రం తాను నటిస్తున్నట్టు చెప్పే క్రమంలో.. తెగ ప్రమోట్ చేశారు నయన్. అనిల్ రావిపూడి మార్క్ జోష్‌తో వీడియోల్లో చెలరేగిపోయారు. వీటిపై కోలీవుడ్‌లో విమర్శలు వచ్చాయట. టాలీవుడ్ సినిమాపై అంత మమకారం ఉంటే అక్కడే సినిమాలు చేయొచ్చుగా? అంటూ కొందరు నెటిజన్లు కామెంట్లు చేశారు. దీనిపై నయన్ ఇటీవలే స్పందించారు. 'సమయాన్ని వృథా చేసుకోవడం నాకిష్టం ఉండదు. వీలును బట్టి నా నిర్మాతలకు సహకరిస్తూనే ఉన్నా. ఈ విషయంపై ఒకరికి సమాధానం చెప్పుకోవాల్సిన అవసరం నాకు లేదు. అది నా వ్యక్తిగతమైన ఛాయిస్' అంటూ నిర్మొహమాటంగా సమాధానమిచ్చింది. ప్రస్తుతం నయనతార చేతిలో తెలుగు, తమిళ, కన్నడ ,మలయాళ భాషల్లో కలిపి ఓ అరడజనుకు పైగా సినిమాలున్నాయి.

# ఆ తర్వాత నటుడిగా చేయడానికేం ఉండదు



ప్రస్తుతం అమీర్‌ఖాన్ తన తాజా ప్రాజెక్ట్ 'సితారే జమీన్ పర్' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అమీర్.. తన కెరీర్ గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుతం నా ఫోకస్ అంతా 'సితారే జమీన్ పర్'పైనే. ఈ సినిమా విడుదలయ్యాక నా కలల ప్రాజెక్ట్ 'మహాభారతం'పై దృష్టి సారిస్తా. అత్యంత భారీగా ఈ చిత్రాన్ని నిర్మించాలనేది నా కోరిక.ఎన్నో ఏళ్ల నుంచి ఈ కథతో ప్రయాణిస్తున్నా. వెండితెర వేదికపై అద్భుతంగా దీన్ని ప్రేక్షకులకు చూపించాలని కలలు కంటున్నా.

ప్రపంచంలో మనం చూసే ప్రతి విషయంలో మహాభారతం ఉంటుంది. ఎన్నో కోణాల, భావోద్వేగాల సమ్మేళనం మహాభారతం. నేటితరానికి, భావి తరాలకు దీని గురించి తెలియజేయాల్సిన బాధ్యత మనందరిలో ఉంది. అయితే.. ఈ సినిమా తర్వాత ఇండస్ట్రీలో నేను నటుడిగా చేయడానికి ఏమీ ఉండదన్నది నా భావన. కానీ నాకైతే నటుడిగానే చనిపోవాలనుంది' అంటూ చెప్పుకొచ్చారు అమీర్‌ఖాన్.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, Printedat JADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),StateTelangana-505001,**Editor:JADAVROHIDAS.RNINo: TGTEL/25/A0870)** Cell:9550100197,9490111460.